


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



Voice of the leader

తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌గారికి జన్మదిన శుభాకాంక్షలు ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నా

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# ఇక సహాయనిరాకరణే

- చంద్రబాబు ప్రకటన -



- దండి మార్చ్‌ని తలపించిన అనపర్తి మార్చ్
- చంద్రబాబు వాహనం ఎక్కేందుకు పోలీసుల ప్రయత్నం
- రక్షణ వలయంగా నిలిచిన కార్యకర్తలు
- లాఠీ చార్జిలో గాయపడ్డ చంద్రదండు ప్రకాష్
- విద్యుత్ సరఫరా నిలిపివేత
- సెల్ ఫోన్ లైట్ల వెలుతురు మధ్య ప్రసంగం

ప్రభుత్వం, పోలీసులకు ఇకమీదట టీడీపీ సహకరించదు. అనపర్తి నుంచే సహాయ నిరాకరణ ప్రారంభం అయిందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. నాడు మహాత్మాగాంధీ చేసిన రీతిలో ఈరోజు 'అనపర్తిమార్చ్' జరిగిందని చెప్పారు. 'అనపర్తిమార్చ్'లో పాల్గొన్న వారందరికీ అభినందన తెలిపారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి అనపర్తిలో జరిగిన రోడ్ షో లో చంద్రబాబు పాల్గొన్నారు. చంద్రబాబు ప్రసంగం అంతా ఉద్రిక్తత నడుమ కొనసాగింది. చంద్రబాబు వాహనం చుట్టూ పెద్ద సంఖ్యలో పోలీసులు చేరుకున్నారు. అయితే కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చంద్రబాబుకు రక్షణగా నిలబడ్డారు. పోలీసులు జరిపిన లాఠీ చార్జ్‌లో చంద్రదండు ప్రకాష్ రెడ్డి తీవ్రంగా గాయపడటంతో వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లాలని చంద్రబాబు

# పసుపు సైనికుల పదఘట్టనలు

అటు చంద్రబాబు.. ఇటు లోకేష్ ..





- అడ్డుకునేందుకు భారీగా పోలీసు బలగాలు
- తిరగబడిన జనం.. నిశ్శేష్టమైన యంత్రాంగం
- పోలీసులను తోసుకుంటూ.. బ్యారికేడ్లను తొక్కుకుంటూ ముందుకు
- వాహనం దిగి కాలినడకన బయలుదేరిన చంద్రబాబు
- సెల్ ఫోన్ లైట్లంతో దారిచూపిన కార్యకర్తలు

ఒక వైపు జనసంద్రం. మరో వైపు భారీగా పోలీసు కవాతు. వారికి తోడు వాహన బలగాలు. రహదారిపై ఎక్కడికక్కడే పోలీసు వాహనాలు. రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శుక్రవారం కన్పించిన దృశ్యాలు. ఇదేదో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా చేపడుతున్న పరిణామం అనుకుంటే పొరపడ్డట్లే. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లను నియంత్రించేందుకు

## పోలీసుల దుర్మార్గపు చర్య: అచ్చెన్న

తూర్పు గోదావరి జిల్లా బలభద్రపురం వద్ద పోలీసులు రోడ్డుపైకూర్చొని చంద్రబాబు కాన్వాయ్‌ని అడ్డుకోవడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. ప్రజాబలానికి భయపడి అడుగడుగునా చంద్రబాబు సభలకు ప్రభుత్వం అడ్డంకులు కల్పిస్తుందని, ఇది దిగజారుడు తనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి ఖూనీ చేసేలా జగన్ వ్యవహరిస్తున్నారని, రాజ్యహింసను ప్రదర్శిస్తున్న అతనికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. ఫ్యాక్షనిస్ట్ పోకడల కలయికే జగన్ అని, నియంతలు కాలగర్భంలో కలిసిపోయిన వైనం అతనికి కూడా చరిత్ర నుండి తెలిసిపోవడం ఖాయమని చెప్పారు.



# ఎన్టీఆర్ గొంతుకను నేను.. నా గళాన్ని ఆపలేరు

- నారా లోకేష్ వెల్లడి

- ఆలయానికి సైతం వెళ్ళనీయకుండా ఆంక్షలా?
- జగన్‌కు నేను యముడిలా కనిపిస్తున్నాను
- కుక్కలకు, పందులకూ పస్సు వేస్తారు
- శ్రీకాళహస్తి బహిరంగ సభలో నారా లోకేష్

'విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారకరాముడి గొంతు నాకు వచ్చింది. ఈ గళాన్ని ఎవరూ ఆపలేరు' అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం దెబ్బకు 420 జగన్ భయపడుతున్నాడన్నారు. అందుకే తన మైకు లాక్కుంటున్నాడని,



ఖాకీలను అడ్డుపెట్టుకొని పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తున్న పిరికిపంద జగన్ అని

# పసుపు సైనికుల పదఘట్టనలు






(మొదటిపేజి తరువాయి)
ప్రభుత్వం పన్నిన పోలీసు వలయం. అయితే పసుపు సైనికుల పదఘట్టనల తాకిడికి పోలీసు యంత్రాంగం నిశ్చేష్టమయింది. యువగళం పాదయాత్రతో గత మూడు వారాలుగా లోకేష్ ప్రభుత్వాన్ని వణికిస్తుంటే, మూడు రోజులుగా చంద్రబాబు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. జనం ప్రభంజనమై వారిరువురికి నీరాజనం పడుతున్నారు. దీంతో ప్రభుత్వ పెద్దలు ఆత్మరక్షణలో పడిపోయారు. వారి పర్యటనలను అడ్డుకునే పన్నాగాలకు తెరదీశారు. పోలీసుల సహకారంతో నియంత్రించాలన్న పన్నాగం బెడిసికొట్టింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోకి ప్రవేశించిన లోకేష్‌ను ఉదయమే భారీగా పోలీసు బలగాలు అడ్డగించాయి. శ్రీకాళహస్తి గుడిలో దైవదర్శనానికి సైతం లోకేష్ ను అనుమతించక పోవటం, ప్రయివేటు స్థలంలోనూ సభకు నిరాకరించడం, దారిపొడవునా ప్రజలతో మాట్లాడకుండా నియంత్రించటం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. అదేరీతిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటన జరుపుతున్న చంద్రబాబు ను సైతం అడ్డుకునేందుకు ప్రయత్నించారు. సామర్లకోట నుంచి అనపర్తి వెళ్ళే మార్గంలో బలభద్రపురం లో రోడ్డుపై వాహనాలు అడ్డుగా వుంచటం, పోలీసులే రహదారిపై బైఠాయించటం, అనపర్తి పట్టణంలో అడుగడుగునా బ్యారికేడ్ లు ఏర్పాటు చేయటం వంటి చర్యలకు పాల్పడ్డారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాదేశిక హక్కులు మంటగలసి పోయాయి. రాష్ట్రంలో హక్కుల హననం ఏవిధంగా జరుగుతుంది అనటానికి ఈ సంఘటనలే పరాకాష్ట. అయితే రెండు చోట్లా పసుపు సైనికులతో పాటు ప్రజానీకం సైతం పోలీసులకు ఎదురొడ్డి నిలబడ్డారు. దీంతో పోలీసు బలగాలు వెనక్కు తగ్గాల్సి వచ్చింది. చంద్రబాబు పర్యటించే మార్గంలో రోడ్డుకు అడ్డుగా వాహనాలు నిలిపి అడ్డుకునే ప్రయత్నాలను ప్రజలు తిప్పి కొట్టారు. వారంతా మూకుమ్మడిగా వాహనాలను పక్కకు తోసేశారు. చంద్రబాబు పయనిస్తున్న వాహనానికి చుట్టూ రక్షణ వలయంగా ఏర్పడి పోలీసులను తోసుకుంటూ, బ్యారికేడ్ లను తొక్కుకుంటూ ముందుకు సాగిన తీరు ప్రజానీకంలో వేళ్లూనుకుని వున్న కసిని బహిర్గతం చేసింది. మరికొంత దూరం వెళ్ళాక భారీ సంఖ్యలో పోలీసు బలగాలు రోడ్డుకు అడ్డుగా వుండటంతో చంద్రబాబు వాహనం దిగి, అక్కడికి 8 కిలోమీటర్ల దూరంలో వున్న అనపర్తి సభా ప్రాంతానికి చేరుకునేందుకు కాలినడకన బయలుదేరారు. చంద్రబాబు వెంట పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు వెంటరాగా, వ్యక్తిగత రక్షణ సిబ్బంది వలయంగా ఏర్పడి ముందుకు సాగారు. ఈ వార్త దావానలంలా వ్యాపించటంతో ఆ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజానీకం తరలి రాసాగారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒక దశలో పోలీసులు కార్యకర్తలపై లాఠీ చార్జి చేశారు. ఆ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్న లైవ్ లింక్ లను నిలిపివేశారు. చీకటి పడటంతో కార్యకర్తలు అంతా సెల్ ఫోన్ లైట్‌లతో చంద్రబాబు కు దారి చూపారు. అక్కడి పరిస్థితిని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య రాష్ట్ర డిజిపి దృష్టికి తీసుకెళ్లారు. జెడ్ ప్లస్ రక్షణ వున్న చంద్రబాబు సభ సజావుగా, శాంతియుతంగా జరిగేందుకు వీలుగా అనుభవజ్ఞుడైన ఉన్నతాధికారిని ఆ ప్రాంతానికి పంపి పరిస్తితి అదుపు చేయాల్సిందిగా కోరారు.

**అనపర్తిలో ఉద్రిక్తత**

చంద్రబాబు పర్యటన సందర్భంగా అనపర్తి లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. దాదాపు 5 కిలోమీటర్ల దూరం కాలినడకన నడిచి అనపర్తి చేరుకున్న చంద్రబాబు కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు కార్యక్రమానికి జనరేటర్ల సహాయంతో లైట్లు ఏర్పాటు చేశారు. పోలీసులు జనరేటర్ లకు తాళాలు వేసి ఆపరేటర్లకు తీసుకెళ్లారు. అయితే జనం ఒక్కసారిగా తిరగబడి జనరేటర్ లకు వేసిన తాళాలు బద్దలు కొట్టి తిరిగి ఆన్ చేశారు. అంతకు ముందే పోలీసులు అనపర్తి లో దుకాణాలను మూయించి వేశారు. ఉద్రిక్త పరిస్థితుల నడుమ మాజీ మంత్రి జవహర్ తో పాటు పలువురు టిడిపి నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. చంద్రబాబు సభకు పరిసర గ్రామాల నుంచి అనపర్తికి భారీగా జనం చేరుకోవటం తో తీవ్ర ఉద్రిక్తత నెలకొని వున్నది.

# ఎన్టీఆర్ గొంతుకను నేను...నా గళాన్ని ఆపలేరు

(మొదటిపేజి తరువాయి)
విమర్శించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం శ్రీకాళహస్తీలో జరిగిన భారీ సభలో లోకేష్ ప్రసంగించారు. తన పేరు చెబితేనే వైసీపీ నాయకులకు ప్యాంటులు తడిసిపోతున్నాయని ఎద్దేవా చేశారు. శ్రీకాళహస్తి లోని ఆలయానికి సైతం తనను వెళ్ళనీయకుండా ఆంక్షలు పెట్టడమేమిటని ప్రశ్నించారు. చంద్రబాబు సిఎంగా వున్నప్పుడు వైఎస్, జగన్, షర్మిల లు పాదయాత్ర చేసినా ఏనాడూ అడ్డుకోలేదని లోకేష్ చెప్పారు. అమూల్ జగన్ రెడ్డికి తాను యముడిలా కనిపిస్తున్నానని, అందుకే జీవో నంబరు 1 తీసుకువచ్చాడన్నారు. జగన్ రెడ్డి ఒక గజినీ, అబద్ధాలు తప్ప ఏమీ మాట్లాడాడు అని లోకేష్ విమర్శించారు. ప్రత్యేక హెూదా, ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు, అమరావతి రాజధాని, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం తదితర విషయాలలో జగన్ అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశాడన్నారు. నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితికి రాష్ట్రపరిస్థితి దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖలో రాజా, మహేశ్వరిలా 15 రోజుల శిశువు చనిపోతే ఆ మృతదేహాన్ని పాడేరు తరలించడానికి అంబులెన్స్ ఇవ్వలేని దద్దమ్మ జగన్ రెడ్డి అని ఆయాన విమర్శించారు. అవగాహన లేని సైకో సీఎం అయితే రాష్ట్రం ఏవిధంగా వుంటుందనటానికి ఈ విధమైయన సంఘటనలే నిదర్శనమని చెప్పారు. ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, ఖాళీల భర్తీ, డీఎస్సీ నోటిఫికేషన్, ల విషయంలో యువతను సిఎం దారుణంగా మోసం చేశాడని లోకేష్ విమర్శించారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ మహిళలకు 45 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తానని మోసగించదన్నారు. జగన్ రెడ్డి రాయలసీమ బిడ్డ అంటూ పాటలు రాయించి మన చెవుల్లో వాయించాడని ఎద్దేవా చేశారు. హంద్రీనీవా పూర్తిచేయలేకపోయాడు, కేంద్రం రూ.5,300 కోట్లు కేటాయించి అప్పర్ తుంగభద్రా ప్రాజెక్ట్ కడుతుంటే వైసీపీ ఎంపిలెవరూ నోరెత్తలేదు అని పేర్కొన్నారు. అమరరాజా, రిలయన్స్ వంటి కంపెనీలను తరిమేసిన కారణంగా వేలాదిమంది యువత ఉద్యోగాలు కోల్పోయారన్నారు. జగన్ కు పబ్లిసిటీ పీక్, మ్యాటర్ వీక్ అంటూ విమర్శించారు.



**లోకేష్ సవాల్**

" నేను డిక్సన్ కంపెనీ బస్సు ఎక్కి ఉద్యోగులతో సెల్ఫీ దిగాను. అదేవిధంగా తనలా ఉద్యోగాలు కల్పించిన వారితో ఒక్క సెల్ఫీ అయినా దిగగలవా?" జగన్ రెడ్డి అని లోకేష్ సవాల్ చేశారు. జగన్ రెడ్డి భూమ్,భూమ్, ప్రెసిడెంట్ మెడల్ బాటిళ్లతోనే సెల్ఫీ దిగాలిఅని లోకేశ్ ఎద్దేవా చేశారు. నిత్యవసరాల ధరలు, విద్యుత్ ఛార్జీలు, గ్యాస్, పెట్రోలు, డీజీలు, ఇసుక, సిమెంట్, ఇనుము ధరలు విపరీతంగా పెంచిన జగన్ ఇంటిపన్ను, చెత్తపన్ను, నీటిపన్ను,విధిస్తూ ప్రజలను బాదుడే బాదుడు అన్నట్టుగా వ్యవహరిస్తునంరన్నారు. రానున్న రోజుల్లో కుక్కలు, పందులకు కూడా పన్నువేయటం తో పాటు పీల్చే గాలికి సైతం పన్ను వేసినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నారు.

**ఎంఎల్ఏ బడా చోర్**

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి బడా చోర్(పెద్దదొంగ) అని లోకేష్ ఆరోపించారు. ప్రభుత్వ భూములు, చెరువులను కబ్జా చేస్తున్నారని చెప్పారు. దాదాపు రెండువేల కోట్ల మేర దోపిడీకి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గాన్ని కేకు ముక్కలా కోసి కుటుంబసభ్యులకు పంచుతున్నాడన్నారు. శ్రీకాళహస్తికి తాను తీసుకువచ్చిన చైనా వారి కంపెనీని ఎంఎల్ఏ తరిమేశాడని ఆరోపించారు. స్వర్ణముఖి నదిలో ఇసుకను దోచుకుంటున్నారన్నారు. శ్రీకాళహస్తి దోపిడీకి అడ్డాగా మారిపోయిందన్నారు.

**మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా**

టిడిపి అధికారంలోకి రాగానే శ్రీకాకుళం ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దగలమని లోకేష్ హామీ ఇచ్చారు. ఆలయాలలో జరిగే దండాలకు చెక్ పెడతామన్నారు. స్వర్ణముఖి నదివద్ద వాటర్ ప్లాంట్ నెలకొల్పుతామని చెప్పారు. రహదారులు, డ్రెయిన్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేస్తామన్నారు. సోమశిల, స్వర్ణముఖి ప్రాజెక్టను పూర్తిచేయగలమని హామీ ఇచ్చారు. పోలీసు కేసులకు కార్యకర్తలు ఎవరూ భయపడవద్దని సూచించారు. సైకో పాలనలో తనతో పాటు పోలీసులూ బాధితులేనని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమ కేసులన్నింటిపైనా జుడీషియల్ విచారణ జరిపిస్తామని, అందుకు కారకులైన అధికారుల తాట తీస్తామని హెచ్చరించారు. బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కుటుంబాన్ని ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# దళితులకు రక్షా కవచంగా టిడిపి

- చంద్రబాబు వెల్లడి



- టిడిపిలో చేరిన మహాసేన రాజేష్
- మేధావులంతా రాజేష్ కళ్ళతో రాష్ట్రాన్ని చూడాలి
- గతంలో నా మాటలు వక్రీకరించారు.



టిడిపిలో చేరిన వారినుద్దేశించి చంద్రబాబు ప్రసంగం దళితుల రక్షణకవచం టీడీపీనే. దళితులకు అత్యధిక ప్రాధాన్యమిచ్చిన టీడీపీలోఉంటేనే దళితసోదరులు ఆత్మగౌర వంతో తలెత్తుకు జీవించగలరన్నారు. అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. దళితులకు సమాజంలో గౌరవం రావాలని భూములిచ్చాం. జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచడంతో ఇంజినీరింగ్ కాలేజీల్లో సీట్లు ఎక్కువగా దళితులకే వచ్చేవి. కాని నేడు ఆ పరిస్థితిలేదన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్. విదేశీ విద్య, స్కాలర్ షిప్స్ ఇచ్చిన ఘనత టీడీపీదేనని చెప్పారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దాపురం నియోజకవర్గంలోజరిగిన కార్యక్రమంలో మహాసేన రాజేష్ టిడిపి లో చేరారు. రాజేష్ తో పాటు పెద్దసంఖ్యలో టిడిపి లో చేరిన నాయకులు. కార్యకర్తలకు చంద్రబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ "మహానుభావుడు అంబేద్కర్ దేశప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలతో జీవించేహక్కును కల్పించారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే అందరూ పని చేయాలి. టీడీపీ రాకముందు ఎస్సీ, ఎస్టీలను భూస్వాములు, పెత్తందారులు నానారకాలుగా ఇబ్బందులకు గురిచేశారు. మనిషి గౌరవం గా బ్రతికే వ్యవస్థకు శ్రీకారం చుట్టేందుకు జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశాం. ఆయన నివేదిక ప్రకారం దళితులకు వినూత్న పథకాల్ని అమలుచేశాం. దళితుల్ని, అంటరానివారిని చూసిన వారిపై అట్రాసిటీ కేసులుపెట్టేందుకు ప్రతిమండలానికి ఎస్సై. ఎమ్మా ర్వోని నియమించాం. బాధ్యతలు ఇచ్చాం. ఎస్సీలు ఊరికిదూరంగా ఉండటానికివీల్లేదు.. అందరు కలిసే ఉండాలని భావించాం. అని చంద్రబాబు పేర్కొన్నారు. ఎస్సీల్లో ఎవరైనా పుడతారా అని నేను అని ఉంటే ఎస్సీలకు ఇన్ని పథకాలు అమలు చేసి ఉండేవాడినా? నేను మాట్లాడిన మాటల్లో వైసీపీకి అవసరమైన మాటలను కట్ చేసి ప్రచారం చేయాలని చూస్తారు. వ్యవసాయం దండగని ఎక్కడనన్నానో చూపించకపోతే చెప్పుతో కొడతానని చెబితే నిరూపించలేక వెనుదిరిగారు. అంబేద్కర్ కు భారతరత్న రావడానికి నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ గా ఎన్టీ రామారావు అద్భుతమైన కృషి చేశారన్నారు. జగ్జీవన్ రామ్ చనిపోయిన తరువాత హైదరాబాద్ ఎల్బీనగర్ లో మొట్ట మొదట ఆయన విగ్రహాన్ని పెట్టింది టీడీపీనేనని చెప్పారు. ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్ని చేశాం. కాకి మాధవ్ రావును చీఫ్ సెక్రటరీగా. జీఎంసీ బాలయోగిని లోక్ సభ స్పీకర్ గా చేసిన ఘనత టీడీపీకే దక్కింది. రాష్ట్రంలో గంజా యి,



బ్లేడ్ బ్యాచ్ లు ఎక్కువయ్యాయి. మహిళల మానప్రాణాలకు రక్షణ కొరవడింది. జగన్ వందజన్మలెత్తినా దళితుడిని లోక్ సభ స్పీకర్ని చేయలేడు. ఉన్మాది. సైకో ముఖ్యమంత్రిగా ఉన్నారు. టీడీపీ సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి జగన్ భయపడుతున్నారు. అనపర్తిలో నిర్వహించాలనుకున్న పబ్లిక్ మీటింగ్ క్యాన్సి ల్ చేస్తున్నారు. మీటింగ్ నిర్వహించుకునే హక్కు నాకు అంబేద్కర్ ఇచ్చారుగాని జగన్ ఇవ్వలేదు.

మేధావులంతా మహాసేన రాజేష్ కళ్లతో రాష్ట్రాన్ని, ప్రజల బాధల్ని చూడాలని చంద్రబాబు కోరారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మేధావులు ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. కొంతమంది సోకాల్డ్ మేధావులు మనుగడ కోసం సైకో బ్యాచ్ లో చేరిపోయారు. ప్రతి ఇంటినుంచీ ఒకరు జెండా పట్టుకొని రోడ్డు మీదకు రావాలి అని పిలుపునిచ్చారు. పేదవాళ్లను లక్షాధికారుల్ని చేయాలన్న ధ్యేయంతో పనిచేస్తున్నాను. సైకో పాలన ఇంకా కొనసాగితే ప్రజల ఒంటిమీద బట్టలు కూడా కొట్టేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. . దళితులకు ఎవరు అన్యాయం చేశారో, ఎవరు న్యాయం చేశారో రాష్ట్ర వ్యాప్తంగా చర్చజరగాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రశ్నిస్తున్న దళితులపై దాడులు పెరిగిపోయాయి. దళిత ఆడబిడ్డల మానప్రాణాల్ని జగన్ ప్రభుత్వం అంగడి సరుకుగా మార్చిందని చెప్పడానికి బాధపడు తున్నాను. డాక్టర్ సుధాకర్ ను చంపేశారు. అవినీతి, దోపిడినీ ప్రశ్నించిన దళితబిడ్డలకు శిరోముండనాలు చేస్తున్నారు. వైసీపీఎమ్మెల్సీ ఒక దళితుడిని చంపేసి డోర్ డెలివరీ చేశారని చెప్పారు.

**మహాసేన రాజేష్‌కు అభినందన**

మహాసేన రాజేష్ ను అరెస్ట్ చేసి భయభ్రాంతులకు గురిచేశారు. నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసినవ్యక్తి రాజేష్ అని చంద్రబాబు అభినందించారు. సంపద సృష్టించే మార్గం నాదగ్గర ఉంది. పేదరికంలో ఉండే దళితుల కు అండగాఉండి అందరితో సమానంగా వారిని పైకి తీసుకొస్తాను అని హామీ ఇచ్చారు. ఎవరో ఏదో చేస్తారని చెప్పే మాయమాటలు నమ్మి మరోసారి దళితులు మోసపోవద్దని కోరుతున్నానన్నారు. పట్టాదారు పాస్ బుక్ టీడీపీప్రభుత్వంలో 5 ఏళ్లల్లో రూ.40,252 కోట్లు దళితుల కోసం సబ్ ప్లాన్ అమలుచేశామని చెప్పారు. 2014లో వార్షిక ప్రణాళిక రూ.4,876 కోట్లు ఉంటే 2018-19 నాటికి రూ.11,228 కోట్లకు పెంచాం. అంటే 150 శాతం పెంచాం. ఆ లెక్కన రూ.11,200 కోట్ల నుంచి కనీసం రూ.30వేల కోట్లకు పెంచి ఉండాలి కాని సైకో ముఖ్యమంత్రి నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ కోసం ఏటా రూ.200 కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ కోసం ఏటా రూ.2,500 అందించామని వివరించారు.

దళితులకోసం ప్రత్యేకంగా 27పథకాల్ని అమలుచేస్తే సైకోముఖ్యమంత్రి వాటన్నింటినీ రద్దుచేసి, దళితుల్ని రోడ్డున పడేశాడు. దళితనిధులను నవరత్నాలకు మళ్లించి జగన్ రెడ్డి దళితద్రోహిగా మిగిలిపో యాడని విమర్శించారు.

**నేనూ ఒకడిని ... మహాసేన రాజేష్**

చంద్రబాబుకి దళితులంటే ఇష్టంలేకపోతే, ప్రధానమంత్రి సైతం లేచినిలబడి 'అధ్యక్షా' అని పిలిచేస్థానంలో దళితుణ్ణి కూర్చోబెట్టేవారా? అని మహాసేన రాజేష్ పేర్కొన్నారు. "2019 ఎన్నికలకు ముందు, జగన్ దళిత, గిరిజనుల్ని నమ్మించి. వారికి చంద్రబాబుని విలన్ గా చూపించి, ఆయావర్గాల ఓట్లుదండుకొని ముఖ్యమంత్రి అయ్యాడు. జగన్ విజయం కోసం పనిచేసిన వాళ్లలో నేనూ ఒకడిని. జగన్ అధికారంలోకి వచ్చాక తన సైకోయి జాన్ని, శాడిజాన్ని బయటపెట్టాడు. అదిచూశాక తెలిసితెలిసీ ఛీ...వీడికా నేనుపనిచేసింది అనిపిం చింది. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వాళ్లకు హారతులు, భారీ ర్యాలీలు చేయించిన మూరు?డు జగన్ రెడ్డి. బీటెక్ విద్యార్థులు నేడు హైదరాబాద్ లో ఇడ్లీలు అమ్ముకోవాల్సి వస్తోంది. చంద్రబాబు 2019లో గెలిచి ఉంటే అమరావతి నిర్మాణం పూర్తయ్యేది...పరిశ్రమల రాకతో రాష్ట్రం కళకళలాడి, యువకులందరికీ ఉద్యోగాలొచ్చేవి. చంద్రబాబు పాలన నిజంగా రామరాజ్యమే అని సైకో పాలన చూసిన తర్వాత అర్థమైంది. చీకటి వచ్చాకే వెలుగు విలువ ఏంటో తెలుస్తుంది." అని రాజేష్ వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డెక్కి జీతాల కోసం అడుక్కోవాల్సి వస్తోంది. దళితులకు చంద్రబాబు 27పథకాలు అమలు చేస్తే, ఈ సైకో జగన్ వాటిని రద్దు చేసి తన రంగురాళ్ల పథకాలతో మోసం చేస్తూ ఆదేనిజమైన సంక్షేమంఅని బలహీనవర్గాల్ని నమ్మించే ప్రయత్నంచేస్తున్నాడు. చంద్రబాబును దళితద్రోహిగా జగన్ రెడ్డి 2019 ఎన్నికలముందు ప్రజల్లో విషప్రచారం చేశాడు. నేడు ఏపీలోని ప్రతిఇంటి నుండి ఒక యువకు డిని తెలుగుదేశంపార్టీకి ఇవ్వాలని కోరుతున్నా. మీరు మీ బిడ్డల్ని ఇస్తున్నది రాష్ట్రభవిష్యత్ కోసమని తెలుసుకోండి. బిల్ గేట్స్, బిల్ క్లింటన్, రతన్ టాటా లాంటి దిగ్గజాలను ఏపీకి తెచ్చిన వ్యక్తి చంద్రబాబు. కేంద్రస్థాయి అధికారులు చంద్రబాబును చూస్తే ఒదిగి ఉంటా రు. జగన్ రెడ్డిమాత్రం వాళ్ల కాళ్లవద్ద సాష్టాంగపడుతున్నాడు. ఢిల్లీ వీధుల్లో అందర్నీ దేబిరిస్తూ తిరుగుతున్నాడు. మనకు ఇటువంటి ముఖ్యమంత్రి అవసరమా? ప్రతి ఒక్కరూ ఆలోచించాలి అని కోరారు. దళితులకు చంద్రబాబు ఏంచేశారో? జగన్ రెడ్డి ఏం చేశారో బహిరంగంగా చర్చి ద్దాం...వైసీపీ నుండి మొలతాడు కట్టిన మగాడు ఎవడైనారావొచ్చు...మేం రెడీ అని రాజేష్ సవాల్ విసిరారు. దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది చంద్రబాబు అయితే వారికి ముష్టి వేస్తూ అవమానిస్తున్నది జగన్ రెడ్డి. దళితులు తమఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవాలన్నా, గర్వంగా తలెత్తుకు జీవిం చాలన్నా తిరిగి 2024లో జరిగేఎన్నికల్లో చంద్రబాబుకు పట్టంకట్టాలని వేడుకుంటున్నా. రూ.10లక్షలకోట్లకుపైగా అప్పులు చేసిన జగన్ రెడ్డి నవరత్నాలపేరుతో మనకు ముష్టిప థకాలు అమలుచేస్తున్నాడు. శక్తిసామర్థ్యాలున్న దళిత యువతను నిరుద్యోగులుగా మిగిల్చాడు..ధరలు పెంచి దళిత, గిరిజన, బడుగుబలహీన వర్గాల జేబులు లూటీ చేస్తున్నాడన్నారు. నేటి నుండి నా ప్రయాణం టీడీపీతో కొనసాగుతుంది. నేను టీడీపీ కుటుంబ సభ్యుడిని. పార్టీకోసం నేటి నుండి ప్రాణాలకు తెగించి పనిచేస్తానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నా. నాతో నావెంట నడిచే అందర్నీ ఆశీర్వదించాలని చంద్రబాబుని, టీడీపీని కోరుతున్నా." అని విజ్ఞప్తి చేశారు.

# శ్రీకాళహస్తిలో యువనేతకు బ్రహ్మరథం







యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర 22వరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రవేశించింది. భైరాజు కండ్రిక విడిది కేంద్రం నుండి పాదయాత్ర ప్రారంభం కాగా, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోకి శివనాథపురం వద్ద యువనేత శ్రీకాళహస్తి నియోజకవర్గంలోకి అడుగుపెట్టారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున లోకేష్‌కు ఎదురేగి కేరింతలు కొడుతూ స్వాగతం పలికారు. శ్రీకాళహస్తి శివార్లలోని రాజీవ్ నగర్ పంచాయతీ టిడ్కో గృహాలను యువనేత పరిశీలించారు. టిడిపి హయాంలో 90శాతం పూర్తయిన గృహాలను మిగిలిన 10శాతం పూర్తిచేసి ఇవ్వకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోందని లబ్ధిదారులు అరగుండుతో నిరసన వ్యక్తంచేశారు. యువనేతను కలిసి తమ గోడు విన్నించుకున్నారు.



అనంతరం శ్రీకాళహస్తి వివిఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన బహిరంగ సభకు పెద్దఎత్తున జనం హాజరయ్యారు. భోజన విరామానంతరం శ్రీకాళహస్తిలో యువనేతకు పాదయాత్రకు అనూహ్య స్పందన లభించింది. దారిపొడవునా పూలవర్షం కురిపించి బాణాసంచా కాలుస్తూ లోకేష్ కు నీరాజనాలు పలికారు. లోకేష్‌ని చూసేందుకు పరిసర గ్రామాల నుంచి మహిళలు, యువత, వృద్ధులు తరలివచ్చారు. శ్రీకాళహస్తి బిపి అగ్రహారం గంగమ్మగుడి వద్ద అభిమానులు యువనేత పాదయాత్ర విజయవంతంగా సాగాలని కోరుతూ 101



కొబ్బరికాయలు కొట్టారు.

శ్రీకాళహస్తి పట్టణంలో అడుగడుగునా యువనేతను చూసేందుకు జనం ఎగబడటంతో నిర్ణీత సమయానికంటే 2గంటల ఆలస్యంగా పర్యటన సాగింది.

**పాదయాత్రను అడ్డుకునేందుకు అడుగడుగునా అడ్డంకులు**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యువనేత పాదయాత్రను అడ్డుకునేందుకు పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. రాజీవ్ నగర్ టిడ్కో గృహాల వద్ద లబ్ధిదారులనుద్దేశించి లోకేష్ మాట్లాడేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పాదయాత్ర దారి పొడవునా వందలాది పోలీసు బలగాలను మొహరించి యుద్ధ వాతావరణాన్ని సృష్టించారు. పోలీసుల నిర్బంధాన్ని



అధిగమిస్తూ ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ యువనేత పాదయాత్ర ముందుకు సాగింది.

**యువనేత పాదయాత్రలో వ్యక్తమైన వివిధవర్గాల అభిప్రాయాలు: నిశ్చితార్థానికి వచ్చి పెళ్లికూడు ఆశించవద్దని ఎమ్మెల్యే అన్నాడు**

**-షేక్. మీర్జాబి, రాజీవ్ నగర్ కాలనీ, శ్రీకాళహస్తి**

టిడిపి ప్రభుత్వంలో నాకు పెన్షన్, టిడ్కో ఇల్లు వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చాక మాకు రెండూ ఇవ్వడం లేదు. మా కాలనీకి వచ్చినప్పుడు ఇంటి గురించి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని అడిగితే నిశ్చితార్థానికి వచ్చి పెళ్లికూడు ఆశించొద్దు అన్నారు. ఉండటానికి ఇల్లు లేక మామిడి తోట వద్ద నెలకు రూ.3 వేలకు కాపలాగా



ఉంటున్నాం. ఎనిమిది నెలల క్రితం నా భర్తకు బీడీ కార్మికుల కింద ఇచ్చే పెన్షన్ తొలగించారు. కనీసం నాకైనా ఇవ్వండని అడిగితే నీ మొగుడు చచ్చినట్లు సర్టిఫికెట్ తెచ్చుకోమని ఎమ్మెల్యే అన్నాడు.

**కారు లేకపోయినా..ఉందని రేషన్ పీకేశారు**

**- రేణుక, శ్రీకాళహస్తి.**

నా కొడుకు పేరు మీదున్న కారు ఎప్పుడో రెండేళ్ల క్రితం అమ్మేశాం. అయినా కారు ఉన్నట్లుగా చూపిస్తోందని రేషన్ తీసేశారు. మా కార్డు, మా కొడుకు కార్డు రెండూ తొలగించారు. ఇద్దరినీ ఎలా తొలగిస్తారు..? మా వీధిలో



కనీసం తాగడానికి నీళ్లు కూడా లేవు. లైట్లు లేవు. నడవడానికి రోడ్డు లేదు. చీకటైతే మా కాలనీ అడవిని తలపిస్తోంది.

**పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వాలి**

**-హేమాద్రియాదవ్, ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు. తిరుపతి**

టీడీపీ ప్రభుత్వంలో ప్రైవేట్ సంస్థల్లో పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ వచ్చేది. కానీ ఈ ప్రభుత్వం వచ్చి రద్దు చేసింది. ఫీజ్ బకాయిలు ఉండటం వల్ల వేలాది మంది పేద విద్యార్థుల సర్టిఫికెట్లు కాలేజీల్లో నిలిచిపోయాయి. దీంతో ఏదైనా ప్రైవేట్ ఉద్యోగాలకు కూడా వెళ్లలేకపోతున్నారు. జగన్ సీఎం అయ్యాక ఎయిడెడ్ విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజనాన్ని నిలిపివేసి విద్యార్థుల పొట్ట కొట్టారు. ఇవన్నీ మళ్లీ అమలు చేయాలని



నారా లోకేష్ కు విన్నవించాము. యువగళం పాదయాత్రకు మా జేఏసీ తరపున సంఘీభావం తెలుపుతున్నాం.

**పనులు చేసుకోవడానికి ఇసుక దొరకడం లేదు**

**- తాపీమేస్త్రి సుబ్రహ్మణ్యం, శ్రీకాళహస్తి**

భవన నిర్మాణ కార్మికులు పనిచేసుకోవాలంటే ఇసుక ఉండటం లేదు. ఇసుక ధరలు పెరగడం వల్ల నిర్మాణాలు పెద్దగా జరగడం లేదు. దీంతో పని లేకుండా పోతుంది. ఇసుక ధరలో అందుబాటులో ఉండేలా చేయాలి. పక్క రాష్ట్రాలకు తరలించే ఇసుక ఇక్కడి వాసులకు అందిస్తే మాకు పని దొరుకుతుంది కదా.?



చైతన్యరథం

https://www.telugudesam.org/



## ఆత్మీయ సమావేశం

విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం గరుడబిల్లి గ్రామంలోని సాలాపు సన్యాసినాయుడు ఫంక్షన్ హాల్ నందు మాజీ ఎమ్మెల్యే, ఇన్చార్జ్ కొండపల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి డా.వేపాడ చిరంజీవి రావుని పరిచయం చేస్తూ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు, చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జి కిమిడి నాగార్జున పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు గారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తానని హామీ ఇచ్చారు.



పార్వతీపురం మండలం గొచ్చెక్క పంచాయతీ గిరిజన గ్రామాలు లిడికివలస, కొత్త లిడికి వలసలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న పార్వతీపురం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు, పార్వతీపురం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బోను దేవి చంద్రమౌళి, పెదబొండపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు యాండ్రాపు రామినాయుడు, గొచెక్క పంచాయతీ నాయకులు.

## చంద్రబాబు సభను అడ్డుకోవటం దుర్మార్గం

- ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

టీడీపీకి వస్తున్న ప్రజాధరణ చూసి జగన్ కి ఓటమి భయం పట్టుకుంది. అందుకే టీడీపీ సభల్ని అడ్డుకుంటున్నారు. తూ.గో జిల్లా అనపర్తిలో చంద్రబాబు నాయుడు సభను అడ్డుకోవటం దుర్మార్గం. సభకు ఉదయం అనుమతి ఇచ్చి సాయంత్రం రద్దు చేయుటం ఏంటి? జగన్ చెప్పినట్టు విని పోలీసులు వ్యవస్థకు చెడ్డపేరు తెస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రతి పోలీసు అధికారి పేరును డైరీలో నోట్ చేస్తున్నాం. భవిష్యత్తులో ఎవర్ని వదిలపెట్టేది లేదు. జగన్ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారు. వైసీపీ పాలనలో జనం విసుగు చెందారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయం.



విజయనగరం జిల్లా సాలూరు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ టీడిపి అభ్యర్థి డా.వేపాడ చిరంజీవి రావుని పరిచయం చేస్తూ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సంధ్యారాణి మాట్లాడుతూ చిరంజీవి రావు గెలుపునకు ప్రతీ టీడిపి కార్యకర్త, నాయకుడు సమైక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని చెప్పారు.

# మీరు పోలీసులా.. ఉన్మాదులా : నక్కా ఆనందబాబు



అనపర్తి లో జాతీయ అధ్యక్షులు చంద్రబాబు గారిని పోలీసులు అడ్డుకున్నందుకు నిరసనగా లిడెత్ ఆఫ్ డెమోక్రసీస్లోగన్ తో సెల్ ఫోన్ ఫ్లాష్ లైట్లతో గుంటూరు లోని లాడ్జి సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మార్చ్ చేస్తూ మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు, టిడిపి నాయకులు నిరసన తెలియజేశారు. గుంటూరు శంకర్ విలాస్ వద్ద రోడ్డుపై మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు, టిడిపి నేతలు బైఠాయించారు. దీంతో గుంటూరు నగరం లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు కాన్వాయ్ ని తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో పోలీసులు అడ్డుకోవడాన్ని మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు గారు ఖండించారు. పోలీసులే ఉన్మాదుల్లా వ్యవహరిండం ప్రజాస్వామికమన్నఆయన... ఘటనపై డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు కాన్వాయ్ అనపర్తి వెళ్లకుండా పోలీసులే రోడ్డుపై అడ్డుగా కూర్చోడం వింతగా ఉందని, గతంలో ఇటువంటి పరిస్థితి దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఏ స్థాయిలో దిగజారిపోయి అధికారపార్టీకి ఊడిగం చేస్తుందో చెప్పేందుకు ఈ ఘటన ప్రత్యక్ష ఉదాహరణకు అద్దం పడుతుందన్నారు. చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం కోసం ఎన్నికల కోడ్ ను సాకుగా చూపిస్తున్నపోలీసులు... రోడ్డుపై బైఠాయించి కాన్వాయ్ ని అడ్డుకోవాల్సిన అసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. జిల్లాలో ఎక్కడా లేని ఆంక్షలు ఇక్కడే ఎందుకని ప్రశ్నించారు.

# చంద్రబాబు కాన్వాయ్‌ని అడ్డుకోవడం దుర్మార్గపు చర్య : అశోక్‌బాబు

ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు కాన్వాయ్ ని తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో పోలీసులు అడ్డుకోవడాన్ని టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యనిర్వాహణ కార్యదర్శి, ఎమ్మెల్సీ పి. అశోక్ బాబు ఖండించారు. ఈ ఘటనపై డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... చంద్రబాబు కాన్వాయ్ అనపర్తి వెళ్లకుండా పోలీసులే రోడ్డుపై అడ్డుగా కూర్చోడం వింతగా ఉందని, గతంలో ఇటువంటి పరిస్థితి దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఏ స్థాయిలో దిగజారిపోయి అధికారపార్టీకి ఊడిగం చేస్తుందో చెప్పేందుకు ఈ ఘటన ప్రత్యక్ష ఉదాహరణకు అద్దం పడుతుందన్నారు. చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం కోసం ఎన్నికల కోడ్ ను సాకుగా చూపిస్తున్నపోలీసులు, రోడ్డుపై బైఠాయింది కాన్వాయ్ ని అడ్డుకోవాల్సిన అసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. జిల్లాలో ఎక్కడా లేని ఆంక్షలు ఇక్కడే ఎందుకని ప్రశ్నించారు. గత రెండు రోజులుగా చంద్రబాబు నిర్వహించిన సభలకు ప్రజల నుంచి విశేష స్పందన రావడంతో భయపడిన తాడేపల్లి ప్యాలెస్ వర్గాలు... నేటి అనపర్తి సభను బలవంతంగా అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు.

## రైతులపై కేసులా ? : మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



14 మంది రైతులపై కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ ను అడగటమే రైతులు చేసిన తప్పా? రైతుల పెట్టిన కేసు వెనక్కి తీసుకోకుంటే, రైతుల పక్షాన పోరాడతామని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే జగన్ రెడ్డి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. పార్వతీపురం వీరఘట్టం మండలం చలివెంద్రిలో 2 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలంటూ మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ని ధాన్యం రైతులు అడ్డుకుని సమస్యను పరిష్కరించాలని అడిగినందుకు 14 మంది రైతులపై కేసు పెట్టడం సరైన చర్య కాదని, అధికారులు, జగన్ రెడ్డి ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.

## రైతులపై కేసులు హేయం



రాజాం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ సూచనల మేరకు శుక్రవారం సమావేశం నిర్వహించారు. మన్యం జిల్లా వీరఘట్టం మండలం చలివేంద్రి గ్రామానికి గురువారం నాడు వచ్చిన కలెక్టర్‌కు రైతులు తమ సమస్యను మొరపెట్టుకుందామని నిరసన వ్యక్తం చేస్తే రైతుల సమస్యలకు పరిష్కార మార్గం చూపకుండా విధులకు భంగం కలిగించారని వారిపై కేసులు నమోదు చెయ్యడం హేయమైన చర్యగా టిడిపి నేతలు అభివర్ణించారు. దీనిని ఖండిస్తున్నామని తెదేపా నేతలు నిరసన వ్యక్తం చేశారు.తక్షణమే 14 మంది రైతుపై నమోదుచేసిన కేసులు ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు.

# వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది

**ప్రభుత్వంపై ధ్వజమెత్తిన నందమూరి రామకృష్ణ**



వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ వ్యాఖ్యానించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన నేపథ్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకటగురుమూర్తి శుక్రవారం హైదరాబాద్ లో నందమూరి రామకృష్ణను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ... రాష్ట్రంలో పరిస్థితులు నానాటికి దిగజారి పోతున్నాయని, వైసీపీ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలతో రాజధాని అమరావతిని చంపేశారని, పోలవరాన్నిముంచేసారని, రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా తయారు చేశారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వ అరాచకాలకు ప్రజలు విసిగిపోయారని, కాబట్టే చంద్రబాబు, లోకేష్ ల పర్యటనలకు జనం బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



జమ్మయ్యపేటలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిగా ఇవ్వకుండా ఇళ్లను ఖాళీ చేయమని దారుణం. బాధితులను బెదిరించడం సమన్వసం కాదు. న్యాయం చేయని పక్షంలో న్యాయస్థానాలు ద్వారా పోరాడతాం.

- పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే

# ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ వేదిక కార్యక్రమం



తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు అధ్యక్షతన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ వేదిక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ టీడీపి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డా. వేపాడ చిరంజీవి రావుని అభ్యర్థిగా మన ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించడం చాలా ఆనందకరమని. ప్రతి తెలుగుదేశం కార్యకర్త ఓటర్లను దగ్గరుండి బూతు వద్దకు తీసుకువెళ్లి ఓటు వేయించి ఉత్తరాంధ్రా ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ వేపాడచిరంజీవిని గెలిపించి నారా చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇచ్చి వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు ఈ ఉత్తరాంధ్రా ఎమ్మెల్సీ గెలుపు మొదటి గెలుపు అని ఆయన అన్నారు. అలాగే ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ నాకు ఇంతటి అవకాశం ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నేను జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన నా మీద పెట్టిన ఈ నమ్మకాన్ని నేను వొమ్ము చేయనని నేను ఉపాధ్యాయుడుగా పనిచేసిన సమయంలో విద్యార్థుల కోసం పోరాటాలు చేసానని ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు వలన నిరుద్యోగ సమస్యలు ఎక్కువుగా కనిపిస్తుందని ఉద్యోగాలు భర్తీ చేయలేదు రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాలేదని అన్నారు. ప్రతి కార్యకర్త గ్రామంలోని వాటర్ వద్దకు వెళ్లేటప్పుడు ఎకౌంటు మీ చిరంజీవి మాస్టారుగా చెప్తే మా విద్యార్థులకు అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున, చోడవరం ఇంఛార్జి బత్తుల తాతయ్య బాబు.డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్.పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు ఆకిరీ ప్రసాద్ రావు, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కలిదిండి పాణి రాజు. టిడిపి రాష్ట్ర మత్స్యకార కన్వీనర్ మైలపల్లి సింహాచలం.బీసీ సెల్ కార్యదర్శి దాంగ బులోక, భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ . డెంకాడ మండల పార్టీ అధ్యక్షులు పల్లి భాస్కరరావు.సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంఛారిజులు. యూనిట్ ఇంఛార్జిలు.బూత్ ఇంచార్జిలు.కార్యకర్తలు, అభిమానుల పాల్గొన్నారు .

# పార్టీ విస్తృతస్థాయి సమావేశం



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విషయమై చర్చించు నిమిత్తం విజయనగరం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశా నికి ముఖ్య అతిధులుగా పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి హాజరయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో గల రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, పట్టణ/మండల స్థాయి నాయకులు, వార్డు/గ్రామ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్పొరేటర్, ఎంపిటిసి, సర్పంచులు, బూత్ ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



## ప్యాకేజీ పూర్తిగా ఇవ్వకుండా ఖాళీ చేయమనడం దారుణం

భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్వాసిత గ్రామమైన జమ్మయ్యపేటలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిగా ఇవ్వకుండా ఇల్లును ఖాళీ చేయమని అధికారులను బాధితులను బెదిరించడం జరిగిందని టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. భోగాపురం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ని కలిసి అర్హులైన వారికి తగిన ప్యాకేజీ ఇచ్చిన తర్వాతే వారి యొక్క ఇల్లుమ ఖాళీ చేయించాలని కోరడమైనది. వారికి తగిన న్యాయం చేయని పక్షంలో న్యాయస్థానాలు ద్వారా పోరాడి వారికి అండగా నిలుస్తామని చెప్పడం జరిగింది.



"ఇదేమి కర్మ మన రాష్ట్రానికి" తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస సూచనల మేరకు, 74వ వార్డు క్లస్టర్ ఇంచార్జి వియ్యపు కొండబాబు ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది.



కురుపాం నియోజకవర్గం కొమరాడ మండలం గంగరేగువలసలో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో అదే మండలానికి చెందిన గంగరేగువలస యం.పి.టి.సి సభ్యులు వారి అనుచరులు, కుమ్మరిగుంట గ్రామ సర్పంచ్, అనుచరులతో కలిసి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన యం.యల్.సి శత్రుచర్ల విజయరామరాజు అరుకు పార్లమెంట్ అధ్యక్షురాలు, నియోజకవర్గ ఇంచార్జీ , ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు.

## జర్నలిస్టుల నిరసనకు సంఘీభావం



విజయనగరం జిల్లా కలెక్టరేట్ వద్ద జర్నలిస్టుల నిరసన దీక్షా శిబిరాన్ని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు సందర్శించి సంఘీభావం తెలియచేశారు. కేఎల్ పురం జర్నలిస్టుల కాలనీలో అక్రమ ఆక్రమణలు తొలిగించి, అర్హులైన జర్నలిస్టులకి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీడీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, పట్టణ, మండల అధ్యక్షులు ప్రసాదుల ప్రసాద్ రావు, బొద్దుల నరసింగరావు, జనసేన నాయకులు గురాన అయ్యలు, బాలు, ఆమాద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు దయానంద్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గొర్ల శ్రీనివాస్ నాయుడు, లోక్ సత్తా నియోజకవర్గ ఇందార్జ్ నాగభూషణ్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి సతీష్ , సీనియర్ జర్నలిస్టులు, వివిధ జర్నలిస్టు యూనియన్ల ప్రతినిధులు తమ సంఘీభావం తెలిపారు. పట్టణ జర్నలిస్టులంతా పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

సంక్షేమ పథకాల పేరిట రూ.10లు పంచిపెట్టి రూ.100 కొట్టేస్తున్న ప్రభుత్వం. ఏదోక పథకం పేరు చెప్పి ఉదయం బటన్ నొక్కి సాయంత్రం మద్యం విక్రయాల రూపంలో దోచుకుంటున్నారు.
- జ్యోతుల నెహ్రూ, మాజీ ఎమ్మెల్యే



# జగన్ దరిద్రుడు కాక ధర్మాత్ముడా? : నిమ్మల కిష్టప్ప



"లోకేశ్ పాదయాత్ర, చంద్రబాబు రోడ్ షోలకు వచ్చిన జనాన్నిచూసి, వైసీపీనేతలు ఓర్వలేక పోతున్నారు. నోళ్లకు పనిచెప్పి, పిచ్చికుక్కల్లా మొరుగుతున్నారు. పిచ్చివాగుడు వాగించడానికి కొడాలినాని లాంటివాళ్లను జగన్ ప్రత్యేకంగా నియమించాడని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప అన్నారు. శ్రీకాళహస్తిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ దరిద్రుడు కాక ధర్మాత్ముడా అని కొడాలిని ప్రశ్నిస్తున్నాం అని. చంద్రబాబునాయుడు పరిపాలన చేయకూడదంటున్న నానీని, జైలుకెళ్లివచ్చిన జైలుపక్షులు, అవినీతిపరులు రాష్ట్రాన్ని పరిపాలించవచ్చా అనిప్రశ్నిస్తున్నాం. లోకేశ్, చంద్రబాబు ప్రతిఏటా వారి ఆస్తులు ప్రకటిస్తుంటే, రోజాగానీ జగన్మోహన్ రెడ్డి గానీ ఏనాడైనా వారి ఆస్తులుప్రకటించారా? తమ ఆస్తులపై సీబీఐ విచారణ కోరే దమ్ము, ధైర్యం రోజాకు, జగన్ రెడ్డికి ఉన్నాయా? చిత్తూరుజిల్లాలో మంత్రులు, వైసీపీఎ మ్మెల్యేలు చేస్తున్న అవినీతిపై సీబీఐ విచారణకోరు రోజా. కాళహస్తి ఎమ్మెల్యే మదుసూదన్ రెడ్డి అవినీతి, అక్రమార్జన, దోపిడీపై రోజా సీబీఐ విచారణ కోరాలి. కాళహస్తిలో 1000కోట్ల విలువైన ఆస్తుల్ని వైసీపీనేతలు కబ్జాచేసిన వైనంపై సీబీఐ విచారణకోరు రోజమ్మా. జగన్ రెడ్డి, నీలాంటి మంత్రులు, వైసీపీనేతలు చంద్రబాబు అవినీతి చేశాడంటూ, నానా రకా లుగా దుష్ప్రచారం చేశారు. తప్పుడు రాతలతో పుస్తకాలు వేశారు. చివరకు ఏం సాధించా రు? ఎప్పుడు జనాన్ని నమ్మించ డానికి పాడినపాటలే పాడటం మానుకోండి రోజమ్మా. 22ఏ భూముల్ని చుక్కలభూముల జాబితానుంచి తొలగించి వైసీపీనేతలు, మంత్రులు కాజేస్తు న్నారు. రోజాకు, మంత్రులకు దమ్ముంటే భూములకబ్జా వ్యవహారంపై సీబీఐ విచారణ కోరాలి . సోమశిలప్రాజెక్ట్ లో ఈ మూడున్నరేళ్లలో ఒక్కఇటుకైనా పేర్చారా? మీరుఇచ్చిన హామీలు, ప్రజల్ని వంచించిన తీరుపై లోకేశ్ ప్రశ్నిస్తున్నాడని ఆయన్ని అడ్డుకుంటున్నారు.

# నిప్పులు కురిపిస్తున్న మార్తాండుడు లోకేష్ : పార్థసారధి



"యువగళం పాదయాత్రలో లోకేశ్ రోజు రోజుకీ నిప్పులు కురిపించే మధ్యాహ్న మార్తాండుడిలా మారుతున్నాడు. లోకేశ్ వెంటనడుస్తున్నయువతీయువకులు, అభిమానులు, కార్యకర్తలకు నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నారని టీడీపీ సీనియర్ నేత పేర్ల పార్థసారథి రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు దేశంమెచ్చిన నాయకుడని. ఆయన గొప్పతనం గల్లీల్లో తిరిగేసిల్లీ ఫెలోలకు ఏం తెలుస్తుంది? మహాపాపానికి పుట్టిన కుక్కమూతిపిందెలు కొన్ని లోకేశ్, చంద్రబాబులపై అవాకులు చవాకులు పేలుతున్నాయి. రోజాకు చీర, సారె, పసుపు-కుంకుమ పంపితే అదితప్పా? అవును నిజంగా తప్పే. తనకు చీర పంపారని రోజాకు కోపమొచ్చింది. బికినీనో, గోచీనో పంపితే ఆమె నిజంగా సంతోషించేది. రోజాను ఇప్పటికే నగరిప్రజలు నగర బహిష్కరణ చేశారు. గంటా, అరగంటా అనే అంబటి రాం బాబు, రంభలవద్ద రంకె లేసినట్టు, జనంలోకూడా వేస్తున్నాడు. వచ్చే ఎన్నికల్లో అంబటి రాంబాబుకి తెలుగుప్రజలు గొంగలికప్పి, సాగనంపడానికి సిద్ధమయ్యారు.

# ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం దుర్మార్గం : పయ్యావుల కేశవ్



టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటనను పోలీసులే అడ్డుకోవడం దుర్మార్గం. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రతి పోలీసు అధికారి పేరును డైరీలో నోట్ చేస్తున్నాం. భవిష్యత్తులో ఎవర్ని వదిలపెట్టేది లేదని పయ్యావుల కేసవ్ అన్నారు. ప్రతిపక్ష నాయకుడు పర్యటనకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి జగన్ అండ్ కో హడలిపోతుంది. అనపర్తిలో చంద్రబాబు ప్రసగించకుండా పోలీసులను ఉపయోగించి బహిరంగ సభను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనపర్తి సభకు జిల్లా పోలీసుల నుంచి అన్ని అనుమతులు తీసుకున్నా అకారణంగా సభకు అనుమతులు లేవంటూ అడ్డుకోవడం అప్రజాస్వామికం.



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పలాస నియోజకవర్గంలో వైసీపీ నుండి టీడీపీలోకి కుటుంబాలను పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు.

## ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన జగన్ ప్రభుత్వం : యనమల



ఎన్నికలకోడ్ అమల్లో ఉందంటూ నారా చంద్ర బాబు నాయుడు సభలను అడ్డుకోవడం ప్రభుత్వ అరాచక త్వానికి, నిరంకుశత్వానికి అర్థం పడు తోందని యనమల రామకృష్ణుడు అన్నారు. దేశం లో ఎక్కడాలేని ఆంక్షలు ఆంధ్రప్రదేశ్ లోనే పెట్టడం జగన్ రెడ్డి ఫ్యూడల్ మనసత్వానికి అద్దంపడుతు న్నాయి. పోలీసులతో తెలుగుదేశం పార్టీ సభలను అడ్డుకోవాలనుకోవడం హేయనీయం. 175 నియోజకవర్గాల్లో గెలుస్తామంటూ గొప్పలు చెప్పు కుంటున్న వైసీపీ పెద్దలు తెలుగుదేశం పార్టీ సభలను ఎందుకు అడ్డుకుంటు న్నారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయారన్న విషయం మరోసారి స్పష్టమైంది.

# లోకేష్ యువగళం పాదయాత్రను చూస్తే జగన్‌కు చెమటలు : కాలవ శ్రీనివాసులు



"యువగళం పాదయాత్రకు ప్రభుత్వం సృష్టిస్తున్న అడ్డంకులు చూస్తుంటే, ప్రజాస్వామ్యంలో ఉన్నామా.. నియంత్రత్వం, రాచరికాల్లోఉన్నామా అనే అనుమానం కలుగుతోందని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. శ్రీకాళహస్తిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్ని నిర్బంధాలు, ఆంక్షలు, షరతులు బహుశా దేశంలో ఏ రాజకీయ కార్యక్రమానికి పెట్టి ఉండ రు. లోకేశ్‌ని చూస్తే జగన్‌కు ఎందుకు తడిచిపోతోందో అర్థంకావడంలేదు. రాయలసీమలో పుట్టిన జగన్ ఇంత పిరికివాడని తాము ఎప్పుడూ అనుకోలేదని, మగాడిలా, ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలనచేస్తాడనే ప్రజలంతా అనుకున్నారు. జగన్ రాయలసీమవాడని చెప్పుకోవ డానికి సీమప్రజలు సిగ్గుపడుతున్నారు. ఎవరూ ఇంత అధ్వాన్నంగా చెత్తపాలన, అవినీతి పాలన చేయలేదు.. మున్ముందు కూడా చేయలేరు. లోకేశ్ ను అడ్డుకోవడానికి కాళహస్తిలో వందలమంది పోలీసుల్ని నిలిపారు. కాళహస్తి సమీపంలో టీడీపీప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను చూడటానికి చెప్పడానికి వీల్లేదని డీఎస్పీ చెప్పడమేంటి? ప్రభుత్వ అసమర్థత కు ఆనవాళ్లుగా నిలిచిన టిడ్కో గృహసముదాయాలు చూస్తే జగన్ కు కోపం వస్తుందనే పోలీ సులు అడ్డుకున్నారు. ఆఖరికి దేవుడి దర్శనానికి కూడా వెళ్లకుండా పోలీసులు లోకేశ్ ను అడ్డుకోవడం దుర్మార్గంకాదా?

# జగన్‌ను సమర్థించినంత మాత్రాన గొప్పవాడు కాదు : గడికోట శ్రీకాంత్ రెడ్డి

సిగ్గు,శరంలేకుండా అడ్డంగా జగన్ రెడ్డిని సమర్థించినమాత్రాన ఆయనేమీ సచ్ఛీలుడు, నీతిమంతుడు కాలేడని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వై.ఎస్.కుటుంబం నీతికి, విశ్వసనీయతకు ప్రతిబింబం అంటూ ఏదేదో మాట్లాడాడు. భారతదేశంలో అత్యంత అవినీతికుటుంబం, ఫ్యాక్షన్ కుటుంబం, రక్తచరిత్ర కలిగిన కుటుంబం వై.ఎస్.కుటుంబమని తాము తేల్చిచెబుతున్నాం. లక్షలకోట్ల ప్రజలసొమ్ము కాజేసి, రూ.43వేలకోట్ల సొమ్మును ఈడీతో జప్తుచేయించుకొని, 16నెలలు జైల్లో మగ్గిన వ్యక్తి, మా ముఖ్యమంత్రి అనిచెప్పుకోవడానికి వైసీపీనేతలకు సిగ్గులేకపోయినా, ప్రజలకు, ప్రతిపక్షాలకు ఉంది. గడికోట శ్రీకాంత్ రెడ్డిలాంటి వాళ్లు సిగ్గు, శరం లేకుండా అడ్డం గా తన నాయకుడిని సమర్థించినంత మాత్రాన అతనేమీ సచ్ఛీలుడు, నీతిమంతుడు కాలేడు. యువగళం పాదయాత్ర ఒక ప్రజాఉద్యమం. దాన్నిఆపే ప్రసక్తేలేదు. ఎవరు ఎన్ని రకాలు గా అడ్డుకోవాలని చూసినా, ప్రతిబంధకాలు కల్పించినా ప్రజాబలంతో తాము ముందుకే సాగుతామని పోలీసులకు స్పష్టంచేస్తున్నాం. పోలీస్ వ్యవస్థ ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి ఒత్తిళ్లకు తలొగ్గకుండా రాజ్యాంగవిలువల్ని, ప్రజాస్వామ్యాన్నికాపాడితే, వారికే మంచిదని హితవుపలుకుతున్నాం.

చైతన్యరథం

https://www.telugudesam.org/

"ఎస్సీ, ఎస్టీ పిల్లలకు కనీసం తిండి పెట్టలేని జగన్ రెడ్డి సి.ఎం పీఠం నుంచి దిగిపోవాలి. గురుకుల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి. - మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు





## జగనాసుర రక్త చరిత్ర పుస్తకం" విడుదల

రాష్ట్రంలో జగనాసుర రాక్షస పాలన కొనసాగుతుందని ఇది ప్రజలు గుర్తించాలని మాజీ మంత్రి, టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. టీడిపి రూపొందించిన "జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని" ప్రత్తిపాటి వారి స్వగృహంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, సొంత చిన్నాన్నను చంపుకున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి కుటుంబం అధికారంలో ఉన్న లేకపోయినా సిబిఐ చుట్టూ తిరుగుతున్నారని, ఇటువంటి వారు మన పాలకులు కావడం రాష్ట్రానికి పట్టిన ఖర్మగా అభివర్ణించారు. సొంత చెల్లిని పక్క రాష్ట్రానికి తరిమేసారని, తల్లిని కూడా సాగనంపారన్నారు. సొంత కుటుంబ సభ్యులకే దిక్కు లేకపోతే ప్రజలను ఎలా పాలిస్తారన్నారు.



## తిరువూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

తిరువూరు పట్టణం, 3వ వార్డు / 4వ వార్డులో టీడిపి నాయకులతో కలిసి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శావల దేవదత్, క్లస్టర్ ఇన్ఛార్జి తాళ్లూరి రామారావు, బొమ్మసాని ఉమా మహేష్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఇదేం కర్మ కరపత్రాలు పంచుతూ ప్రజా సమస్యల మీద ప్రజాభిప్రాయం సేకరణ సేకరించారు.



వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అద్వర్యములో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం చేసి జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరణ చేసిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి ఆంజనేయులు, నియోజకవర్గ పరిశీలకులు మానకొండ శివప్రసాద్.



23వ డివిజన్ లో చింత చిన్నివార్డులో డివిజన్ నాయకులతో ఆత్మీయ సమావేశమైన మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర. 23వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు .



## జగన్ హయాంలో ప్రజల ఖర్చులు పెరిగాయి

22వ డివిజన్లో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నదానం చేసారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్ర ప్రజల ఆదాయం గణనీయంగా తగ్గి, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ఖర్చులు మాత్రం విపరీతంగా పెరిగాయని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. గురువారం 22వ డివిజన్ కృష్ణలంక సర్వీస్ రోడ్డు రామయ్య లాడ్జి దగ్గర కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలను ఇబ్బంది పెట్టి, ప్రతిపక్ష పార్టీలు ఉండకూడదనే విధంగా జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుంది, అది దుర్మార్గమన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## 'జగనాసుర రక్తచరిత్ర పుస్తకావిష్కరణ



అచ్చంపేట మండలం కొత్తపల్లి గ్రామంలో పెద్దకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత బాబాయిని చంపిన కేసులో నిందితులను ఇప్పటికి పట్టుకోలేకపోవటం జగన్ హస్తం ఉండటమే దీనికి కారణం అని, నాడు ఎంపీ సీటు కోసం, బాబాయిని అడ్డు తొలగించుకున్నారని దానిని మొదట గుండెపోటుగా చిత్రీకరించి, తర్వాత గొడ్డలిపోటుగా తేలిందన్నారు. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ అతని సోదరుడు అవినాష్ రెడ్డిలు, కలిసి బాబాయిని హతమార్చారని, అయితే నాడు ఆ నేరాన్ని అధికారంలో ఉన్న తెలుగుదేశం పై నెట్టి తన సాక్షి పత్రికల్లో పిచ్చి రాతలు రాశారన్నారు. మరి 2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం బాబాయి హంతకులను ఎందుకు పట్టుకోలేక పోయిందో సమాధానం చెప్పాలన్నారు. వివేకా కుమార్తె సునీతమ్మ న్యాయం చేయమని జగన్ ను కోరితే ఎందుకు సహకరించలేదో ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న టిడిపి నేతలు



తెలంగాణకు అక్రమ ఇసుక తరలింపును తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు రాజగోపాల్ తాతయ్య మరొకసారి అడ్డుకున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం జొన్నలగడ్డ నుండి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలింపును తెలంగాణ బోర్డర్ వద్ద అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఇసుక కొరత వల్ల పనులు లేక చాలా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇసుక మాఫియా డాన్లు ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు యదేచ్ఛగా ఇసుకను తోలుతున్నారు. గత నెల రోజుల క్రితం లింగాల నుండి తెలంగాణకు తరలివెరుతున్న ఇసుకను పట్టించడం జరిగింది, అయినా కానీ అప్పటినుండైనా అధికారులు స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటూన్నారు. పోలీసు వారు కానీ, గనుల శాఖ వారు గాని, రెవెన్యూ సిబ్బంది కానీ ఎవరు కూడా ఈ ఇసుక మాఫియాను అడ్డుకోలేకపోయారని అన్నారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



ఇదేమి -ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇదేం-ఖర్మ మన మహిళలకు - మన డివిజన్ కి అంటూ గురువారం సాయంత్రం సెంట్రల్ నియోజకవర్గం పరిధి లోని బి.ఆర్.టి.యెస్ రోడ్, శారదా కళాశాల వద్ద నుండి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమ మహేశ్వరరావు పాల్గొని, మహిళలతో కలిసి ఇంటిఇంటికి తిరిగడం జరిగినది. 9261292612 కి ప్రజలచేత మిస్డ్ కాల్ చేపించి ఈ వైసీపీ ప్రభుత్వం మీద విరక్తి చెంది విసిగి వేసాగి చెందిన వారికి ఈ వైసిపి ప్రజావ్యతిరేక పాలన గురించి ప్రజలకు వివరించడం జరిగినది. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కి మొదటి నుంచి కూడా మహిళలు అండగా ఉంటూ ఈరోజు మహిళల సమస్యలు తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ నాయకులుగా మేము ఇంటి-ఇంటికి వెళ్తుంటే మహిళలు తమ బాధలు చెప్పుకుంటున్నారు అని అన్నారు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



"కావలిలోనే కాక రాష్ట్రమంతా రౌడీ రాజ్యం సాగుతుంది. వెంటనే అణచకపోతే ప్రజలు బ్రతికే పరిస్థితుల్లో లేరు.కావలి ప్రజలను గాలికొదిలేసిన ఎమ్మెల్యే. సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలి.

- మాలేపాటి సుబ్బానాయుడు, కావలి నియోజకవర్గ ఇంచార్జి

# నిరుద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని నిరూపిద్దాం : అబ్దుల్ అజీజ్



రాష్ట్రంలో ఉండే నిరుద్యోగ యువత అంతా ప్రభుత్వం పై వ్యతిరేకంగా ఉన్నారని నిరూపించేందుకు సరైన సమయం వచ్చిందని ప్రతి ఒక్కరు సైనికుల్లా పోరాడి ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ను గెలిపించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పిలుపునిచ్చారు. క్లస్టర్ ఇంచార్జిలు, పార్టీ ముఖ్య నేతలతో సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర శివ ప్రసాద్, మునిసిపల్ మాజీ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని. కార్యకర్తలు అందరూ ఇప్పటి నుంచే రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి శ్రీకాంత్ నీ గెలిపించాలని కోరారు.. తక్కువ సమయం ఉందని ప్రతి ఒక్క ఓటు కీలకం అన్నారు. రాష్ట్ర వ్యాప్తం గా వైసీపీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయ నీ. శ్రీకాంత్ గెలుపు సునాయాసం అన్నారు. అనంతరం సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ నోటిఫికేషన్లు లేక రాష్ట్ర యువత భవిష్యత్తు అంధకారంలో ఉందని. వారి గొంతుకను వినిపించేందు కు శ్రీకాంత్ను గెలిపించాలని కోరారు. అయా క్లస్టర్ పరిధిలో ఉండే ప్రజలను పట్టభద్రులను చైతన్యవంతులను చేసి శ్రీకాంత్ నీ ఆశీర్వ దించేలా క్షేత్రస్థాయిలో పనిచేయా లని పిలుపునిచ్చారు. లోకేష్ బాబు పాదయాత్ర కు జనాలు తరలి వస్తున్నారని, అది చూసి న వైసీపీ నేతలకు వెన్నులో వణుకు పుడు తోందన్నారు. అందుకే లోకేష్ పై విమర్శలు చేస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కావలిలో రెచ్చిపోతున్న వైసిపి నేతలు



తన పొలానికి ఆనుకొని ఉన్న పైడేరు వాగు కింద గ్రావెల్ తవ్వుతున్న వైసీపీ నేతలు అక్కడ గ్రావెల్ తవ్వితే తన పొలానికి నష్టం వాటిల్లుతుందని అడ్డుకున్న తిరుమల శెట్టి నరేంద్రబాబు అనే రైతు నిన్న రాత్రి తన నివాసానికి వచ్చి ఉప సర్పంచ్ సాయిచరణ్ , గుమ్మడి మల్లికార్జున అనే వైసిపి నేతలు తనపై దాడి చేశారని ఆరోపిస్తున్న నరేంద్రబాబు అల్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కావలి ఆసుపత్రిలో చికిత్స, నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో రైతును పరామర్శించిన కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు గ్రావెల్, ఇసుక ఇష్టారాజ్యంగా తోలుకుంటూ అడ్డొచ్చిన వారిపై వైసీపీ నేతలు దాడి చేస్తున్నారని మండిపడ్డారు. ఇసుక మాఫియాకు అడ్డొచ్చాడని టిడిపి నేత తిరుమల శెట్టి నరేంద్ర పై విచక్షణ రహితంగా కర్రలతో దాడి చేయడం అమానుషం అన్నారు. బరితెగించిన వైసీపీ నాయకులకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కావలిలో ఆర్‌టిఎస్ గ్రూప్ సమావేశం



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సూచనల మేరకు కావలి నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఆర్.టి.ఎస్ గ్రూప్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జోన్-3 కో-ఆర్డినేటర్ శ్రీమతి గుంటుపల్లి శ్రీదేవి చౌదరి ఆర్.టి.ఎస్ గ్రూప్ యొక్క విధివిధానాలను సమావేశంలో వివరించడం జరిగింది. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆర్.టి.ఎస్ గ్రూపును ఏర్పాటు చేయడమైనదని అన్నారు. బూత్, యూనిట్, క్లస్టర్‌ల వారీగా ఉన్న ఇన్చార్జ్లు ఆర్.టి.ఎస్ గ్రూప్ యొక్క ప్రత్యేకతను, గ్రూప్ ను విధంగా ఉపయోగించాలో శ్రీదేవి చౌదరి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ సమావేశంలో కావలి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకటరావు, బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, తదితరులు సమావేశంలో పాల్గొని ఆర్.టి.ఎస్ గ్రూపు యొక్క విధివిధానాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, నియోజకవర్గ పరిశీలకులు గూటూరు కన్నబాబు ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు క్లస్టర్ -9 పరిధిలోని కోట మండలం, కేశవరం పంచాయతి నందు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించిన క్లస్టర్ ఇంచార్జ్ మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి.



# ఇంటింటికి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు : బొల్లినేని

మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు సూచనల మేరకు దుత్తల్లూరు మండలం వెంగన్నపాలెం పంచాయతీ లో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు పేలపూడి వెంకట రత్నం యూనిట్, బూత్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. మండల నాయుకులు, ఇంటింటికీ తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ప్రస్తుతం జగన్ ప్రభుత్వంలో ఏమి కొనేటట్టు, తినేటట్టు లేవన్నారు. జగన్ పాలనలో ప్రజలకు భద్రత లేదన్నారు. నిత్య వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయయున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ టీదర్ల మల్లిఖార్జున, ఎంపీటీసీ దయానందం గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు,మన ప్రియతమ నాయకులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ఒంగోలు నగరంలోని 31వ డివిజన్ విజయ్ నగర్ కాలనీ 12వ లైను వద్ద నుండి ఇదేం కర్మ -మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూతు ఇంచార్జ్ లు నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



యువగళం పాదయాత్రతో జగన్ శిబిరంలో కలకలం. పాదయాత్రకు అడుగడుగున అడ్డంకులు. మనం ప్రజాస్వామ్యంలో వున్నామా? నియంతృత్వంలో వున్నామా?
- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



## ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు

పట్టబద్రుల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఎలాగైనా టిడిపి నేతలు ప్రచారానికి బయట తిరగనీయకుండా చేయాలని కడప నగరంలో పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు రెడ్డిని, పశ్చిమ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని పోలీసులను అడ్డుకుని ఉద్దేశపూర్వకంగా అరెస్టు చేసి ఒంటిమిట్ట కు తీసుకు రావడం చాలా దుర్మార్గపు చర్య అని టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. ఇటువంటి అరెస్టుల వల్ల పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపును ఆపలేరని అన్నారు.



## కౌలూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

పాణ్యం మండలం కౌలురు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అదేశల మేరకు కౌలూరు గ్రామ టీడీపీ నాయకులు, టీడీపీ ఎంపిటిసి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యం లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పాణ్యం నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డి పర్యటించారు. మాజీ సమితి ప్రెసిడెంట్ నల్లాల మునిషేష్ రెడ్డి,కౌలురు సర్పంచ్ ఉడల చిన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రొద్దుటూరులో ఇదేం ఖర్మ మన రాష్టానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. జి. వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్. సుబ్రహ్మణ్యం, కృష్ణయ్య, రాజా, రాజేష్, చంద్ర, తమ్మిశెట్టి శ్రీనివాసులు శంషద్దీన్, మెరువా మూర్తి,9వ వార్డు కరిముల్లా, సురేష్ శ్రీనివాసులు, ప్రొద్దుటూరు వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్ట బాలచరణ్ తదితరులు పాల్గొన్నారు.



పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం టౌన్ లో మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని ముఖ్య అతథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. టీడీపీ జెండాని గౌరు చరిత వెంకట రెడ్డి దంపతులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

## చర్చకు రమ్మనడం ఎందుకు ?

వైసీపీ నేతలకు టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరిప్రసాద్ సవాల్ విసిరారు. చర్చకు రమ్మనడం ఎందుకు పోలీసులతో అరెస్టులు ఎందుకు డిప్యూటీ సీఎం అంజాద్ బాషా. నిజంగా ధైర్యం ఉంటే కడప అభివృద్ధి చేసి ఉంటే చర్చకు బహిరంగ సవాల్ విసిరిన వైసీపీ నాయకులు తోక ముడుచుకోవడం ఎందుకని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరిప్రసాద్ అన్నారు. వైసిపి నాయకులు కడపలో అభివృద్ధి కి పరిమితమయ్యారో లేకపోతే ఓపెనింగ్ లకు పరిమితమయ్యారు కడప ప్రజలందరికీ తెలుసునాని అన్నారు. దమ్ముంటే చర్చకు రమ్మని అన్న వైసీపీ నాయకులు అక్రమ అరెస్టులు చేయించడం దుర్మార్గమైన చర్య. స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలు ఎన్నిసార్లు చేస్తారు సీఎం జగన్. నారా లోకేష్ యువగలం పాదయాత్రకు రాష్ట్రవ్యాప్తంగా విశేషమైన ఆదరణ లభిస్తుంది. రాష్ట్రంలో ప్రజలు జే టాక్స్ కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి దుర్మార్గపు పాలనకు ప్రజలు బై బై చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసన



ప్యాపిలి మండలం, పెద్దపూదేళ్ళ గ్రామంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆర్.ఈ.రాఘవేంద్ర గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ... పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనివ్వకుండా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారిని అక్రమ అరెస్టుచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని. ఆంధ్రరాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తుందని అన్నారు. ప్రస్తుత వైసిపి నాయకులు గత తెలుగుదేశంపార్టీ ప్రభుత్వంలో మంజూరైన చెరువులకు శంఖుస్థాపన చేసిన వాటికి మరల శంఖుస్థాపన చేస్తూన్నారే కాని అభివృద్ధి చేసిందేమి లేదని అన్నారు. డోన్‌లో ముడునర సంవత్సర కాలంగా మాఫియా జరుగుతుందని అన్నారు.

## కమలాపురం చెప్పలి రోడ్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



టీడీపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కమలాపురం నియోజకవర్గం కమలాపురం మున్సిపాలిటీ పరిధిలో 9వ చెప్పలి రోడ్డు, అక్కదేవతల కాలనీ పైడిమాన కాలనీ, మాచిరెడ్డిపల్లె రోడ్డులల్లో 9వ వార్డు లో వార్డులో "ఇదేం ఖర్మ - మన రాష్టానికి" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటి ఇంటికి వెళ్ళి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కమలాపురం ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని, పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్ర%శ%లో వివరములు సేకరించి, వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను మహిళలకు వివరించి ,పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612 కి మిస్డ్ కాల్ ఇప్పిస్తూ ,రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తెలుగుదేశం పార్టీని పుత్తా నరసింహారెడ్డి ని గెలిపించాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్



సార్వత్రిక ఎన్నికలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్ లాంటివని కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విజయం సాధించి జగన్ రెడ్డికి చెంపపెట్టు కావాలని అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఐదు మండలాలు, మున్సిపాలిటీ నాయకులు,కార్యకర్తలతో సమన్వయ కమిటీ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్ లాంటి వని ఇక్కడ విజయం సాధిస్తే రాబోయే సార్వత్రిక ఎన్ని కల్లో కూడా తప్పక విజయం సాధిస్తామని తెలిపారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/





రోజుకో అమానవీయ ఘటన. పూటకో దయనీయ దృశ్యం మీ దరిద్ర పాలనలో సర్వసాధారణమైపోయాయి. చనిపోయిన వారిని తరలించేందుకు అంబులెన్సులు రావు. నిరుపేదలు చనిపోతే అనాథ శవాల్లా పడి వుండడమేనా? – నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## టీడీపిలోకి చేరికలు

పలాస నియోజిక వర్గం వజ్రపుకొత్తూరు మండలం బెండి పంచాయతీ మహాదేవిపురం గ్రామంలో వైసీపీ కార్యకర్తలు 150 కుటుంబాలు గౌతు శిరీషమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో శుక్రవారము చేరారు. ఈ సందర్భం మాటలాడుతూ, టీడీపిని బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చెయ్యాలని కోరారు.

## ఘంటసాలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



ఘంటసాలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శుక్రవారం టీడీపీ నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు ప్రతి ఇంటిని సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారంలోకి వెళ్ళిపోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుత్తికొండ వరప్రసాద్, గొర్రెపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు తరలిన తెలుగు తమ్ముళు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబుబాబు నాయుడు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమం లో భాగంగా, శుక్రవారం పెద్దాపురం నియోజకవర్గంలో పర్యటనలో సందర్భంగా సంఘీభావంగా పి. గన్నవరం నియోజవర్గం నుండి తెలుగుదేశంపార్టీ కన్వీనర్ గంటి హరీష్ మాధుర్ బాలయోగి ఆధ్వర్యంలో బారీగా తరలి వెళ్లిన అయినవిల్లి మండలం, అంబాజీపేట మండలం, గన్నవరం మండలం, మామిడికుదురు మండలం నుండి ముఖ్య నాయకులు చిట్టూరి శ్రీనివాస్, నామన రాంబాబు, డొక్కా జగన్నాదం, మద్దాల సుబ్బారావు, కళ్లేపల్లి సుబ్బారాజు, నేదునూరి వీర్రాజు, కుడుపూడి బుజ్జి, మేడిశెట్టి అంజిబాబు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయుకులు తరలివెళ్ళారు.

## బుజబుజ నెల్లూరులో ఇదేం కర్మ కార్యక్రమం

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని బుజబుజ నెల్లూరులో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ ఆధ్వర్యంలో ఇదేం కర్మ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం దుర్మార్గం : పయ్యావుల కేశవ్



టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటనను పోలీసులే అడ్డుకోవడం దుర్మార్గం. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రతి పోలీసు అధికారి పేరును డైరీలో నోట్ చేస్తున్నాం. భవిష్యత్తులో ఎవర్నీ వదిలపెట్టేది లేదు. ప్రతిపక్ష నాయకుడు పర్యటనకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి జగన్ అండ్ కో హడలిపోతుంది. అనపర్తిలో చంద్రబాబు ప్రసగించకుండా పోలీసులను ఉపయోగించి బహిరంగ సభను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనపర్తి సభకు జిల్లా పోలీసుల నుంచి అన్ని అనుమతులు తీసుకున్నా అకారణంగా సభకు అనుమతులు లేవంటూ అడ్డుకోవడం అప్రజాస్వామికం. సంక్షేమ పథకాల పేరిట రూ.10లు పంచిపెట్టి రూ.100 కొట్టేస్తున్న జగన్ రెడ్డి అసలు మోసాన్ని ప్రజలు గుర్తించారు. ఏదోక పథకం పేరు చెప్పి ఉదయం బటన్ నొక్కి సాయంత్రం మద్యం విక్రయాల రూపంలో దోచుకుంటున్నాడు. వైసీపీ ప్రభుత్వంలో ప్రాజెక్టులు కట్టే పరిస్థితి లేదు. దోపిడీ చేయడం తప్ప జగన్ ఏపీ ప్రజలకు చేసిందేమీ లేదు. చెత్త పై పన్ను వేసిన ఘనత జగన్ కే దక్కుతుంది. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారు. వైసీపీ పాలనలో జనం విసుగు చెందారు. కాబట్టే సైకో పాలన పోవాలి... సైకిల్ పాలన రావాలని కోరుకుంటున్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సిఎం కావాలి: కళా వెంకట్రావు




జి సిగడం మండల కేంద్రంలో శుక్రవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని స్థానిక టీడిపి నేతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి పొలిట్ సభ్యులు కిమిడి కళా వెంకట్రావు పాల్గొన్నారు. సందర్భంగా ఆయనకు గ్రామస్తులు పూలమాలలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, స్థానిక ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటిని అదుపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ప్రజలు కష్టాలు తీరాలన్న రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నేతలు పాల్గొన్నారు.

## కొత్తవలస మండల తెలుగు యువత నూతన కార్యవర్గం ఇదే

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల తెలుగు యువత నూతన కార్యవర్గం ఎంపికలు శుక్రవారం లక్కవరపుకోట మండల కేంద్రంలో గల శృంగవరపుకోట మాజీ శాసనసభ్యురాలు కోళ్ల లలిత స్వగృహంలో జరిగాయి. ఈ నేపథ్యంలో కొత్తవలస మండల తెలుగు యువత అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్ రాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొరుబిల్లి ఉపేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు మహాదాసు వెంకట అప్పారావు, రెడ్డి నారాయణమూర్తి ఎంపికయ్యారు. అదేవిధంగా కార్యనిర్వాహక కార్యదర్శులు గొర్లె కిరణ్, గిడుతూరి నాగేష్, గేదెల అప్పలరాజు, కార్యదర్శులుగా ఆంబోతుల అచ్చంనాయుడు, ఇమందుల అప్పలనాయుడు, ఉగ్గిన రాజేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన తెలుగు యువత కార్యవర్గాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ రాంప్రసాద్, వసంత విహార్ అధినేత వల్లూరు జయప్రకాష్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు, టిడిపి నియోజకవర్గ రాజకీయ పరిశీలికులు కిల్లి వేణుగోపాల స్వామి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస మండలానికి చెందిన పలువురు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## రాష్ట్రమంతటా ఒకటే మాట సైకో పోవాలి.. సైకిల్ రావాలి..



రాష్ట్రమంతటా ఒకటే మాట సైకో పోవాలి... సైకిల్ రావాలని ముక్తకంఠంతో అంటున్నారని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్టీఆర్ జిల్లా. కంచికచర్లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతూ, ప్రజలలో చైతన్య కలిగించేలా ప్రభుత్వంపై కొన్ని ప్రశ్నలు సంధించారు. లోకేశ్ యువగళం పాదయాత్రతో జగన్ వెన్నులో వణుకు మొదలైందన్నారు. ప్రతిపక్ష పార్టీలను ఇబ్బందులు పెట్టి పైశాచికానందం పొందడమే వైసీపీ పార్టీ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రజల ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని, నిత్యవసరాలు మాత్రం చుక్కలు చూపిస్తున్నాయన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేక తినడానికి తిండి లేక నానా అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. పన్నుల మోతతో జనాలకు రాష్ట్ర ప్రభుత్వం వాత పెడుతుందన్నారు. వైసీపి పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయాని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎంత దోచుకోవాలో, ఎంత దాచుకోవాలో దోచి దాచేసుకుంటున్నారని విమర్శించారు. నమ్మి ఓటేసినందుకు వైసిపి ప్రభుత్వం మాట తప్పి మడమతిప్పి మాకు అన్యాయమే చేసిందని ఇంటింటికి ఇదేమి ఖర్మ తిరుగుతుంటే ప్రజలు చెప్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజానీకం నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం కోరుకుంటుంది. రాష్ట్రమంతటా ఒకటే మాట సైకో పోవాలి.. సైకిల్ రావాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

## ఆ సంవత్సరం ఈ రోజు

1894



రఫీ అహ్మద్ కిద్వాయ్ జయంతి. రాజకీయ నాయకుడు. సోషలిస్ట్ అయిన కిద్వాయ్ భారత స్వాతంత్ర్య సమరంలో చురుగ్గా పాల్గొన్నారు.




శనివారం, 18 ఫిబ్రవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



రైతు బాంధవుడు ఎన్.టి.ఆర్.

నీటి పారుదల రంగంలో మొదటి సారి వ్యవసాయదారులను భాగస్వామ్యం చేస్తూ సాగునీటి సంఘాలు రూపొందించి కాల్వల మరమ్మత్తులు, నీటి యాజమాన్యం రైతాంగానికే అప్పచెప్పిన రైతు నాయకుడు అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి. జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## మొండి నిర్ణయాలతో ప్రజల బేజారు

ఎమ్మెల్యేల అవినీతి. అక్రమాలు. అంతర్గత కుమ్ములాటలు. దీనికి తోడు జగన్ పాలన, అడ్డదిడ్డమైన విధానాలు, అర్థం పర్థం లేని నిర్ణయాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో శాపాలుగా మారనున్నాయి. మించిన అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటన్నింటికి ముఖ్యమంత్రిగా జగనే బాధ్యుడు. అధికారంలోకి రాగానే ప్రజావేదిక కూల్చివేతతో కర్కశ మనస్తత్వాన్ని చాటి చెప్పి తన పాలన ఎలా ఉంటుందో సంకేతాలు పంపారు. రాష్ట్ర రాజధాని అమరావతి పై మూడు ముక్కలాట ప్రారంభించారు.రాష్ట్ర అభివృద్ధిని తీవ్రంగా దెబ్బతీశారు. శరవేగంగా సాగుతున్న పోలవరం పనులకు బ్రేకులు వేశారు. ఉద్యోగుల నిరసనలపై ఉక్కు పాదం మోపారు. టీచర్లను హింసించి. వేధించి బద్ధ శత్రువులుగా చేసుకున్నాడు. గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన నిధులను లాగేసుకొని సొంత పార్టీ సర్పంచ్లను నానా తిప్పలు పె డుతున్నారు. మున్సిపాలిటీలలో కూడా ఇదే తతంగం. బిల్లులచెల్లింపులు అంతకంటే లేవు. దీనితో సొంత పార్టీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మండిపోతున్నారు. ఇలా ఒకటే రెండు కాదు కర్ణుడికి శాపాల్లా సీఎం జగన్ ను వేధిస్తున్నాయి ప్రజల్లో తీవ్ర ఆ గ్రహం వ్యక్తం అవుతుంది. గతంతో పోలిస్తే ఉప్పు, పప్పు, బియ్యం, వంటలు నెలలతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పెట్రోల్ పై వేస్తున్న వాతలను జగన్ సర్కార్ తగ్గించుకుంటే నిత్యవసర సరుకుల ధరలు దారిలోకి వచ్చే అవకాశం ఉంది. ఆ దిశగా ఆలోచించే విషయమే జగన్ మర్చిపోయారు. బటన్ నొక్కి కోట్లు ప్రేమ ధ్యాస పెట్టిన జగన్ ఇవన్నీ చిన్నపాటి విషయాలు కనిపిస్తున్నాయి. బొంతో ఒరియా కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలన్న అంశంపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో 52 తో ఏజెన్సీ పరిధిలోని స్థానిక గిరిజనులు మండిపోతున్నారు. ఇకపోతే రైతుల సంగతి చెప్పనక్కర్లేదు. ధాన్యానికి మద్దతు ధరలు దక్కడం లేదన్న ఆందోళన నెలకొంది. రైతు భరోసా కేంద్రాల్లో దోపిడీ జరుగుతున్నది. ధాన్యం సేకరణలో 80 కేజీలకు నాలుగు కేజీలు, 100 కేజీలకు5 కేజీలు తీసుకుంటాం అదనంగా తీసుకోవడంతో ఆవేశంతో ఊగిపోతున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, గంగవరం పోర్టు అదానికి అప్పగింత, రైల్వే జోన్ ఉద్యమాలు ఉత్తరాంధ్రలో జోరు అందుకున్నాయి. కార్మికుల ఆందోళన ప్రభావం ఇతర వర్గాలపై కూడా తప్పకుండా ప్రభావం చూపే అవకాశం ఉంది. జీతాలు, పెన్షన్లు సకాలంలో చెల్లించకపోవడం, వేతన సవరణపై ఉద్యోగ సంఘాలు వెలిబుచ్చుతున్న అసంతృప్తి సమాజంలోని మిగతా వర్గాలను సైతం ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఇవన్నీ తెలిసినా జగన్ ఇంకా మొండి గానే వ్యవహరిస్తున్నారంటే 151 సీట్లు గెలుచుకున్న తనుకు డోకా లేదని ఆయన భావిస్తున్నట్టు కనిపిస్తోంది. తేదీ మారకుండా నొక్కుతున్న బ టన్లు తనను కాపాడుతాయని ఆయన గట్టి నమ్మకంతో ఉన్నట్టు భావించవలసి వస్తుంది.

## ముంచిన మూడు రాజధానులు




జీవి రెడ్డి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి

రాజధాని అమరావతి నిర్మాణానికి సేకరించిన భూమి ఇదేమి సరిపోతుంది. ఇంకా సేకరించి బ్రహ్మాండమైన నగరాన్ని అభివృద్ధి చేయాలి. దానికి నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష నేత గా జగన్ చెప్పిన మాటలివి. అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతిపై మనసులో దాచిపెట్టుకున్న కుట్రను ఎంతో జగన్ మూడు ముక్కలాట రూపంలో ప్రారంభించారు. ప్రజాధనంతో కట్టిన ప్రజా వేదికను కూల్చివేసి తన పాలన ఎలా ఉంటుందో రుచి చూపించిన జగన్ రాజధాని విషయంలో కూడా కుట్రపూరితమైన వ్యూహాన్ని అమలు చేయడం ప్రారంభించారు. మూడు రాజధానిలంటూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడానికి రాజకీయ వ్యూ హానికి రూపకల్పన చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు రాష్ట్రానికి ఒక రాజధాని లేకుండా పోవడం దురదృష్ట విషయంగా చెప్పుకోవాలి. ముఖ్యమంత్రి జగన్ సహా వైసిపి నేతలు తలా ఒక మాట మాట్లాడుతూ ప్రజలతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. మూడు రాజధానులలో భాగంగా కర్నూలులో న్యాయ రాజధాని అన్నారు. ఇందుకోసం సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా సాధ్యం కాదన్న విషయం తెలిసి కూడా ఇంతవరకు వారిని సంప్రదించకుండా ఉండటం చూస్తుంటే ప్రభుత్వానికి ఆ ఆలోచన లేనట్టు స్పష్టంగా అనిపిస్తోంది. ఈలోగా జ్యుడీషియల్ అకాడమీ మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి సాక్షాత్తు ప్రధాన న్యాయమూర్తి చేత ఆర్భాటంగా ప్రారంభింప చేశారు. ఇది ఇలా ఉంటే సీనియర్ మంత్రి అయిన ధర్మాన ప్రసాదరావు మాటలు మరో విధంగా ఉన్నాయి. విశాఖ రాష్ట్ర రాజధాని కాకపోతే ప్రత్యేక ఉత్తరాంధ్ర కోసం అవుతాయని హెచ్చరికలు చేయటం ఎవరిని భయపెట్టడానికో తెలియడం లేదు. ఈయన ప్రకటన అనేక అనుమానాలు అనుమానాలకు తావిస్తోంది. ఇంతలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చెప్పిన మాటలు సంచలనం కలిగించాయి. విశాఖ ఒక్కటే రాష్ట్ర రాజధానిగా ఉంటుందని, కర్నూలు హైకోర్టు బెంచ్ మాత్రం ఏర్పాటు అవుతుందని, అలాగే అమరావతిలో అసెంబ్లీ ఒక సెషన్ జరుగుతుందన్న బుగ్గన మాటలు మరింత గందర గందరగోళానికి తెరదీసింది న్యాయస్థానాలలో చుక్కెదురుగుతుందని ముందే గ్రహించి మూడు రాజధానులకు సంబంధించిన బిల్లులను జగన్ ప్రభుత్వం తనంతటతానుగా ఉపసంహరించుకున్నది. ఇప్పటివరకు మళ్ళీ ఆ బిల్లుల జోలికి పోనే పోలేదు. టిడిపి ప్రభుత్వంలో సుమారు రూ.7 వేల కోట్ల రూపాయలు వ్యయం చేసి ఎన్నో రహదారులు. నిర్మాణాలు చేపట్టారు. కానీ జగన్ అధికారంలో రాగానే వాటిని నిలిపివేయడం ఆయన కుట్రపూరిత మనస్తత్వాన్ని బహిర్గతం చేస్తుంది. ఈ వ్యవహారాన్ని నిశితంగా పరిశీలిస్తే అధికారంలోకి రాకముందు నుంచే రాజధాని అమరావతి విషయంలో జగన్ మనసులో కుట్ర దాగుందని భావించాలి. అలాగని రాజధాని విషయంలో ఇప్పటివరకు ఏదైనా చేశారంటే అది లేదు. అమరావతిలో చాలావరకు పూర్తయిన, సగం పూర్తి అయిన భవనాలు, రహదారులు ఎన్నో ఉన్నాయి. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ తన మొండితనం, ఫ్యాక్షన్ మనస్తత్వం శాడిజం ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలకు రుచి చూపించారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



అక్కసుతో సర్కార్ ఎన్ని ఇబ్బందులు పెట్టినా ముందుకు సాగుతున్న యువగళం పాదయాత్ర. మీ అవినీతి, అసమర్ధ, చేతగాని పాలనతో ఆంధ్రప్రదేశ్‌ను నిరుద్యోగప్రదేశ్ గా మార్చేశారు. - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

## జగన్ అండతోనే రాష్ట్రంలో ఇసుక మాఫియా చెలరేగుతోంది: అచ్చెన్నాయుడు



జగన్ అండతోనే ఆంధ్రరాష్ట్రంలో ఇసుక మాఫియా చెలరేగుతోందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. నెల్లూరు జిల్లా బిరంగుంటలో ఇసుక అక్రమ రవాణాని ప్రశ్నించిన టీడీపీ నేత నరేంద్ర పై దాడిని ఖండించారు. వైసిపి అవినీతి ప్రశ్నిస్తే దాడులు చేస్తారా ? రాష్ట్రంలోని సహజ వనరుల్ని వైసీపీ నేతలు దోచుకుంటుంటే చూస్తూ ఊరు కోవాలా ? వైసీపీ నేతలు నెల్లూరు జిల్లాలో రోజు వేలాది లారీల ఇసుక పొరుగు రాష్ట్రాల కు అక్రమంగా తరలిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు? అని సూటిగా ప్రశ్నించారు. తనపై దాడి జరిగిందని నరేంద్ర ఫిర్యాదు చేసినా పోలీసులు ఎందుకు పట్టించుకోలేదు? అధికార పార్టీకే పోలీసులు రక్షణ కల్పిస్తారా? నరేంద్ర ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకుని ఉంటే మరోసారి దాడి జరిగేదా? అని మండిపడ్డారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తావా అంటూ అర్ధరాత్రి టీడీపీ నేతపై వైసీపీ గూండాలు దాడి చేశారంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలా అమలవుతున్నాయో అర్ధం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతిపై ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలపై దాడులకు తెగబడి అంతమొందిస్తున్నారు. వైసీపీ నేతల దాడులు, పోలీసుల అక్రమ కేసులు టీడీపీ నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవన్నారు. జగన్ అరాచక పాలనపై మా పోరాటం ఆగదని హెచ్చరించారు.

## యువగళం నిర్వాహకులను పోలీసులు హింసిస్తున్నారు: వర్ల రామయ్య



ఎమ్మెల్సీ ఎన్నికల పేరుతో యువగళం పాదయాత్ర నిర్వాహకులను పోలీసులు హింసిస్తున్నారంటూ తెదేపా నేత వర్ల రామయ్య రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. ఎన్నికల నియమావళి పేరు చెప్పి పోలీసులు పాదయాత్రలో టిడిపి జెండాలను, బ్యానర్లను తొలగిస్తున్నారని ఆయన అన్నారు. పాదయాత్రలో భాగంగా స్థానిక నాయకులు చేస్తున్న ఏర్పాట్లపై పోలీసులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారన్నారు. సత్యవేడు నియోజకవర్గం, కేవీబీపురం మండలంలో టిడిపి బ్యానర్లు, ఫ్లెక్సీలను పోలీసులు తొలగించారని. రాణిగుంట, కొత్తూరు, తిమ్మసముద్రం, మట్టం, 4 వ కండ్రిగ గ్రామాలలో ఏర్పాటు చేసిన టిడిపి ఫ్లెక్సీలను ఎస్.ఐ సునీల్ నాయకత్వంలో తొలగించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు రాజకీయ పార్టీలతో, పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా జరుగుతాయని ఆయన గుర్తు చేశరు. పాదయాత్రలో ప్రదర్శిస్తున్న టిడిపి జెండాలు గానీ, ఫ్లెక్సీలు గానీ ఎన్నికల నియమావళికి వర్తించవన్నారు. కావున పోలీసులు వాటిని తొలగించాల్సిన అవసరం లేదన్నారు. ఈ నేపథ్యంలో పాదయాత్రలో టిడిపి బ్యానర్లు, జెండాలు తొలగించి అడ్డంకులు సృష్టించవద్దని రాష్ట్ర పోలీసులను ఆదేశించాలని ఆయన కోరారు.

## ఇలాంటి ఆంక్షలు ఎప్పుడూ చూడలేదు: సోమిరెడ్డి




టీడీపీ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డికి అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ... పేద గిరిజన కుటుంబాలను కాపాడాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మంచి పరిపాలన అందించాలని శ్రీవారిని ప్రార్థించానన్నారు. రాష్ట్రంలో ఎన్నో పాదయాత్రలు జరిగినా.. లోకేష్ పాదయాత్రలో ఉన్నన్ని ఆంక్షలు ఎప్పుడు చూడలేదని అన్నారు. జీవో నెంబర్ 1 పేరుతో పాదయాత్రకి పోలీసులతో అడ్డంకులు సృష్టిస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హాస్టళ్లు, గురుకులాల్లోని ఆకలికేకలు: ఆనంద్ బాబు



వసతిగృహాలు, గురుకులాల్లోని విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తూ, చాలీచాలని డైట్ ఛార్జీలు, అత్తెసరు సౌకర్యాలతో రోదిస్తుంటే, రాష్ట్రంలోని పేదపిల్లలకు కూడా తమపిల్లలు అందుతున్న విద్య, సౌకర్యాలనే అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి, మంత్రులు చెప్పడం నిజంగా సిగ్గుచేటని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ... పేదవిద్యార్థుల కడుపునిం పడం చేతగాని దద్దమ్మ ముఖ్యమంత్రి, చేవలేని మంత్రులు పత్రికల్లో మాత్రం అంతా ఉద్ధరిస్తున్నట్లు తప్పుడువార్తలు రాయిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సమీక్షలు, మీ ఉపన్యాసాలు పిల్లల కడుపు నింపవు నాగార్జునా...! విద్యార్థుల వెతలు, ఆకలికేకలు, సబ్ ప్లాన్ అమలు, చంద్రబాబు దళిత, గిరిజనులకు అమలు చేసిన 27పథకాల రద్దుపై బహిరంగచర్చకు వచ్చే దమ్ము, ధైర్యం నాగార్జునకు, మంత్రులకు ఉందా? అని సవాల్ విసిరారు. సాంఘికసంక్షేమ శాఖామంత్రి మేరుగనారార్జునకు చంద్రబాబు, లోకేశ్‌లను విమర్శించే స్థాయిలేదన్నారు. అతనికి దమ్ముంటే ముందువెళ్లి, వసతిగృహాల్లో విద్యార్థులు పడుతున్న అవస్థలు చూడాలని సలహా ఇచ్చారు . మంత్రి మేరుగ నాగార్జున కూడా సాంఘికసంక్షేమ వసతి గృహాల్లోనే చదివాడు. అక్కడ విద్యార్థులకు ఉండేసమస్యలు, బాధలు అన్నీ ఆయనకు తెలుసు. నాగార్జున మంత్రి అయ్యాక రాష్ట్రంలో ఏదో తూతూమంత్రంగా మీడియా లేకుండా 4, 5 వసతిగృహాలు, పాఠశాలల్ని తనిఖీచేశాడు. అక్కడకూడా విద్యార్థులు వారిసమస్యలు చెప్పుకోకుండా, ముందే ఉపాధ్యాయులతో వారి నోళ్లు నొక్కించేశారని మండిపడ్డారు. చంద్రబాబు 2014-18మధ్యలో 37కొత్త రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటుచేశాడు. అసలు అవి ఎక్కడున్నాయో నాగార్జునకు తెలుసా? అవికాకుండా తానుసాంఘికసంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో 26 కొత్త రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకి జీవో ఇస్తే, జగన్ ప్రభుత్వం రాగానే ఆ జీవోని రద్దుచేసిందన్నారు.. వెధవలు పదవుల్లో ఉంటే, దళిత, గిరిజన విద్యార్థులు, పేదవిద్యార్థుల పరిస్థితి ఇలానేఉంటుందన్నారు. దళిత, గిరిజన విద్యార్థులకు ఉమ్మడిరాష్ట్రంలో తొలుత గురుకులాలు ఏర్పాటుచేసింది టీడీపీ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడిఏపీలో 127గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. గురుకులాల హస్టళ్లకు మహర్దశ అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పడంకాదు నాగార్జున. దమ్ముంటే చర్చకురా... మీప్రభుత్వ బాగోతం ఏమిటోతేలుస్తాం. నాగార్జున మాటమీద నిలబడేవాడే అయితే తక్షణమే తాము లేవనెత్తిన అంశాలపై బహిరంగచర్చకు రావాలని సవాల్ విసిరారు. చంద్రబాబు హయంలో ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన దళిత, గిరిజన విద్యార్థులు.. జగన్ ప్రభుత్వంలో తిండికోసం అర్రులుచాస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు ఉత్తుత్తి భోజనం తప్ప, ఎక్కడా ఎలాంటి ఆహారం కానీ, రూపాయిడబ్బుకానీ ఇవ్వడంలేదన్నారు. వసతిగృహాల్లో గ్యాస్ సిలిండర్లులేక, ఉపాధ్యాయులు, వార్డెన్లే వారి సొంత సొమ్ముతో సిలిండర్లుకొని విద్యార్థులకు అన్నం వండిపెట్టిస్తున్నారు. ప్రభుత్వం సరిగా బిల్లులు చెల్లించకపోవడంతో, సరుకులు సరఫరాచేసే కాంట్రాక్టర్లు చేతులెత్తేశారన్నారు దళిత, గిరిజన విద్యార్థులు ఎవరెస్ట్ శిఖరం ఎక్కాలన్న కలను నిజంచేసింది చంద్రబాబే అని గుర్తు చేశారు. గుంటూరులోని బ్రహ్మానంద రెడ్డి స్టేడియం వద్ద ఉన్న గిరిజన సాంఘిక సంక్షేమ హాస్టల్ ఎలా ఉందో ఎప్పుడైనా చూశావా నాగార్జునా?అని ప్రశ్నించారు. పిల్లలకు మంచి తిండి, వసతి సౌకర్యాలు ఉంటేనే వారు చదువుల్లో, ఇతర అంశాల్లో రాణిస్తారు. ఆ విషయం జగన్‌కు, దళిత, గిరిజన మంత్రులకు తెలియదా? రాజ్యాంగపరంగా ఎస్సీ ఎస్టీలకు దక్కాల్సిన ప్రయోజనాలు, హక్కుల్ని కూడా హరిస్తున్న జగన్మోహన్ రెడ్డి, ఆయన మంత్రులు నేడు మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించాలి" అని ఆనంద్ బాబు డిమాండ్ చేశారు.

## క్రైంహబ్‌గా తాడేపల్లి: వంగలపూడి అనిత



తాడేపల్లిలో దివ్యాంగురాలు ఎస్తేర్ రాణి హత్యపై తెదేపా మహిళా నేత వంగలపూడి అనిత జాతీయ మహిళ కమీషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తాడేపల్లి క్రైం హబ్‌గా మారిపోయిందన్నారు. తాడేపల్లిలో సిఎం నివాసం, డీజీపీ ఆఫీసులు ఉన్నప్పటికీ మహిళలకు రక్షణ కరువయ్యిందని విమర్శించారు. డ్రగ్స్ తో ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లుతున్న పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పోలీసుల ఉదాసిన వైఖరితో తాడేపల్లిలో గతంలో అనేక దారుణమైన సంఘటనలు జరిగాయన్నారు. ఫిబ్రవరి 12 న నిందితుడు దివ్యాంగురాలు ఎస్తేర్ రాణిని చిత్రహింసలకు గురిచేశారని. భాధితురాలి తల్లి నింధితుడి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇంతలోనే రాజు దివ్యాంగురాలిపై దాడిచేసి తలపై కత్తితో నరికాడని, హాస్పిటల్ కు తీసుకెళ్లే క్రమంలో దివ్యాంగురాలు మృతిచెందిందన్నారు. పోలీసుల ఉదాసీన వైఖరే దివ్యాంగురాలి హత్యకు కారణమని ఆమె మండిపడ్డారు. నిందితుడు రాజు డ్రగ్స్ కు బానిసైనట్లు తెలుస్తోంది. డ్రగ్స్ దందాపై అనేక మార్లు ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. దివ్యాంగురాలిని అత్యంత దారుణంగా హతమార్చిన రాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఏపీ ప్రభుత్వం డ్రగ్స్ నిషేదం పై చర్యలు తీసుకునేలా కమీషన్ ఆదేశించాలన్నారు. డ్రగ్స్ ప్రభావంతో మహిళలపై జరిగిన నేరాలపై సమగ్ర విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఢిల్లీలో వాయుకాలుష్యం బాగా పెరిగింది. తగ్గించడానికి ప్రభుత్వం ఎంతగా శ్రమిస్తున్న ఫలితం దక్కడం లేదు. ప్రజలు పూర్తిగా సహకరించినప్పుడే ఈ సమస్య తీరుతుంది.

- కేజ్రీవాల్, ఢిల్లీ ముఖ్యమంత్రి

# మమతపై ఉద్యోగుల ఆగ్రహం

## 20 నుంచి 48 గంటల సమ్మె పిలుపు



పశ్చిమ బెంగాల్‌లో స్వల్ప డీఏ పెంపుపై మమత బెనర్జీ ప్రభుత్వం అరుదైన ఉద్యోగుల సమ్మెను ఎదుర్కొంటోంది. ఉపాధ్యాయులతో సహా ఆందోళన చెందుతున్న రాష్ట్ర సిబ్బంది వచ్చే 20వ తేదీన 48 గంటల ఆందోళనకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా తమకు డీఏను ప్రకటించాలని బెంగాల్ ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్ చేస్తూ కోల్‌కతాలో నిరాహార దీక్ష చేపట్టారు. 3 శాతం డీఏ (ప్రియ భత్యం) పెంపు కోసం బెంగాల్ ప్రభుత్వం చేసిన ప్రకటనను మోసంగా పేర్కొంటూ, ఉపాధ్యాయులు సహా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో ఒక వర్గం ఫిబ్రవరి 20న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో 48 గంటల సమ్మెకు పిలుపునిచ్చింది. వారం వ్యవధిలో ఇటువంటి సమ్మె రెండోదని. సంగ్రామి జౌట మంచా (పోరాటానికి ఐక్య వేదిక) బ్యానర్‌తో ఆందోళన చెందుతున్న ఉద్యోగులు డిఏ సమస్యపై సెంట్రల్ కోల్‌కతాలోని షాహిద్ మినార్ మైదానంలో సుమారు వారం రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. ఫిబ్రవరి 13న కూడా పోరాట వేదిక పెన్ డౌన్ సమ్మె చేపట్టింది. సమ్మెలు, బంద్‌లు సహించలేని తృణముల్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన 12 ఏళ్లలో అరుదైనది. రాష్ట్ర ఉద్యోగులు, కేంద్ర ఉద్యోగుల మధ్య ప్రస్తుత డీఏ వ్యత్యాసం 32 శాతంగా ఉంది. కేంద్రం ఇటీవల ప్రకటించిన అదనపు 4 శాతం డీఏ పెంపును అమలు చేస్తే వ్యత్యాసం 36 శాతానికి చేరుకుంటుంది. "3 శాతం డీఏ పెంపు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పట్ల మమతా బెనర్జీ సానుభూతికి నిదర్శనమని, మద్దతుకు ప్రతిబింబమని ఆర్థికమంత్రి భట్టాచార్య బడ్జెట్ ప్రసంగంలో అన్నారు. ఈ పెంపుదల వల్ల రాష్ట్ర ఖజానాపై ఎంత భారం పడుతుందో చెప్పడానికి నిరాకరిస్తూ, "మేము గణితాన్ని వర్కవుట్ చేస్తున్నా"మని అన్నారు.

## 370 రద్దు పిటిషన్లపై త్వరలో నిర్ణయం

జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370లోని నిబంధనలపై కేంద్రం తీసుకున్న రద్దు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ముందస్తు నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు శుక్రవారం తెలిపింది. ఈ పిటిషన్లపై అత్యవసర విచారణ అవసరమంటూ ఒక పక్షం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాజు రామ్‌చంద్రన్ వాదనలను చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్ నరసింహ, జేబీ పార్ధివాలాతో కూడిన ధర్మాసనం పరిశీలించింది. అయితే సరే. దీనిపై తాను నిర్ణయం తీసుకుంటానని సీజేఐ చెప్పారు. గతేడాది డిసెంబర్ 14న కూడా, పెండింగ్‌లో ఉన్న పిటిషన్లపై బెంచ్ ఎదుట అత్యవసర జాబితా కోసం జోక్యం చేసుకున్న విద్యావేత్త, రచయిత రాధా కుమార్ ప్రస్తావించారు.అంతకు ముందు ఏప్రిల్ 25, సెప్టెంబర్ 23న అప్పటి చీఫ్ జస్టిస్ ఎన్‌వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం పదవీ విరమణ చేసినప్పటి నుంచి ఆర్టికల్ 370లోని నిబంధనలను రద్దుపై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించడానికి జాబితా చేయడానికి అంగీకరించింది.

ఈ పిటిషన్లను విచారించిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలో భాగమైన మాజీ సీజేఐ రమణ, జస్టిస్ ఆర్ సుభాష్ రెడ్డి పదవీ విరమణ చేయడంతో సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనాన్ని మళ్లీ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇద్దరు మాజీ న్యాయమూర్తులతో పాటు, న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ బిఆర్ గవాయ్, సూర్యకాంత్‌లు ధర్మాసనంలో భాగమయ్యారు. ఇది 2020 మార్చి 2న రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ల బ్యాచ్‌ను ఏడుగురు న్యాయమూర్తుల పెద్ద బెంచ్‌కు సూచించడానికి నిరాకరించింది. 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370లోని నిబంధనలను రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

## అదానీ-హిండెన్ బర్గ్ వ్యవహారంలో మేమే కమిటీ వేస్తాం - సుప్రీంకోర్టు

అదానీ వ్యాపార సామ్రాజ్య స్థితిగతులపై ఇటీవల హిండెన్ బర్గ్ నివేదిక తీవ్ర కలకలం సృష్టించడం తెలిసిందే. ఈ నివేదిక నెగెటివ్ ప్రభావం చూపడంతో, అదానీ ఒక్కరోజులో రూ.50 వేల కోట్లు నష్టపోవాల్సి వచ్చింది. అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విలువ దిగజారింది. అదానీ గ్రూప్ అకౌంట్లలో మోసాలకు పాల్పడుతోందని ఆ నివేదికలో పేర్కొన్న ఒక్క మాట... అదానీ వ్యాపార సామ్రాజ్యాన్ని తీవ్రంగా కుదిపివేసింది. హిండెన్ బర్గ్ నివేదిక అనంతరం రాజకీయ పక్షాలు తమ విమర్శలకు మరింత పదునుపెట్టాయి. ఈ క్రమంలో, అదానీ-హిండెన్ బర్గ్ వ్యవహారంపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను సుప్రీంకోర్టు నేడు విచారించింది. కమిటీ నియామకం కోసం కేంద్రం సీల్డ్ కవర్ లో కొందరు నిపుణుల పేర్లను సూచించగా... సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జేబీ పార్థివాలాలతో కూడిన సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. సభ్యుల పేర్లు, కమిటీ విధివిధానాలతో కూడిన వివరాలను కేంద్రం ఈ నెల 13నే సుప్రీంకోర్టుకు అందించింది. ఈ వ్యవహారంలో తామే విచారణ జరుపుతామని ఆ మేరకు కేంద్రం ప్రతిపాదించింది.

## ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడే సోరోస్ లక్ష్యం

బిలియనీర్ పెట్టుబడిదారుడు జార్జ్ సోరోస్‌పై బీజేపీ శుక్రవారం ఎదురు దాడి ప్రారంభించింది. ప్రధాని నరేంద్ర మోదీని మాత్రమే కాకుండా భారత ప్రజాస్వామ్య వ్యవస్థను కూడా లక్ష్యంగా చేసుకున్నాడని ఆరోపించింది. ఈ యుద్ధం భారతదేశానికి వ్యతిరేకంగా సాగుతోందని, యుద్ధానికి, భారతదేశ ప్రయోజనాలకు మధ్య ఉన్నది ప్రధాని మోదీ అని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ విలేకరులతో అన్నారు. సోరోస్ వ్యాఖ్యలను అందరూ ఏకస్వరంతో ఖండించాలని ఆమె కోరారు. సోరోస్ భారత ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలను కుంటు న్నారని, ఇక్కడ ప్రభుత్వాన్ని నడపాలని కొందరు "చేతితో ఎంపిక చేసుకున్న" వ్యక్తులు కోరుకుంటు న్నారని ఆమె ఆరోపించారు. భారతదేశం సహా ప్రజాస్వామ్య వ్యవస్థల్లో జోక్యం చేసుకోవడానికి ఒక బిలియన్ డాలర్లకు పైగా నిధిని ఆయన సృష్టించారని ఆమె పేర్కొన్నారు.

## 'కాల్ సెంటర్'లో సిబిఐ సోదాలు

కొంతమంది వ్యక్తులు టెక్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్‌లుగా నటిస్తూ మొబైల్ కాల్ సెంటర్ ద్వారా అమెరికా పౌరులను మోసం చేస్తున్నారనే ఆరోపణలకు సంబంధించి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ గురువారం ఢిల్లీ, చుట్టుపక్కల నాలుగు ప్రదేశాల్లో సోదాలు నిర్వహించింది. ఆపరేషన్ సమయంలో, ఏజెన్సీ 15 మొబైల్ ఫోన్లు, ఏడు ల్యాప్‌టాప్‌లు, క్రిప్టో పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు, బాధితులతో సంభాషించడానికి ఉపయోగించిన స్క్రిప్టులతో పాటు 3.09 కోట్ల రూపాయల నగదు స్వాధీనం చేసుకుంది. ప్రథమ సమాచార నివేదికలో పేర్కొన్న వారిలో హరీష్ కుమార్, అమిత్ కుమార్, రాకేష్ కుమార్ అఖోత్రా, రాజ్ కుమారి ఉన్నారు. వారు అద్దె ల్యాప్‌టాప్‌లతోనే మోసానికి దిగుతారని, తమ కార్యకలాపాల గురించి తెలియకుండా డేటాను తొలగించిన తర్వాత ప్రతి కొన్ని నెలలకొకసారి వాటిని మారుస్తారని ఆరోపణలు వచ్చాయి.

## అసోం చేరుకున్న ఎంవీ గంగా విలాస్ క్రూయిజ్ షిప్



ప్రపంచంలోనే అతి పొడవైన రివర్ క్రూయిజ్‌గా పేర్కొన్న ఎంవీ గంగా విలాస్, పొరుగున ఉన్న బంగ్లాదేశ్ గుండా ప్రయాణించి శుక్రవారం అసోం చేరుకుంది. ఈ నౌక భారతదేశం-బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి ధుబ్రిలో జీరో పాయింట్‌ను దాటింది. మార్చి ఒకటిన దిబ్రూఘర్ చేరుకోవలసి ఉంది. జనవరి 13న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫ్లాగ్ ఆఫ్ చేసిన ఎంవీ గంగా విలాస్ తొలి ప్రయాణం చారిత్రక, సాంస్కృతిక, మతపరమైన ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాల్లో స్టాప్ఓవర్లతో భారతదేశ గొప్ప వారసత్వాన్ని ప్రదర్శించడానికి క్యూరేట్ చేశారు. ఈ గంగా విలాస్ అసోంలో 13 రోజులు ప్రయాణించాల్సి ఉంది. దిబ్రూఘర్‌లో ప్రయాణం ముగియడానికి ముందు ధుబ్రి, జోగిఘోపా, పాండు (గౌహతి), కజిరంగా, మజులిలో ఆగుతుంది. విలాసవంతమైన క్రూయిజ్ భారత్, బంగ్లాదేశ్‌ల్లోని ఐదు రాష్ట్రాల్లో 27 నదీ వ్యవస్థల మీదుగా 3,200 కి.మీ కంటే ఎక్కువ దూరం ప్రయాణించేలా ప్రణాళిక చేశారు.

ఈ నౌక ఇప్పటికే ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ మీదుగా ప్రయాణించిందని ప్రకటన పేర్కొంది.


చైతన్యరథం
https://www.telugudesam.org/

త్వరలో రాజీనామ చేయబోతున్నా.. బాగా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్న.రాజీనామా చేయాలని బోర్డుకు సమాచారం ఇచ్చాను. పేద, అభివృద్ధి చెందే దేశాలకు ఆర్థిక సాయం చేశా.

– మాల్పాస్, ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు



# గగనంలో అజ్ఞాత వస్తువుల జాడకు కఠిన నిబంధనలు: బైడెన్



వాషింగ్టన్: గగనతలంలో కనిపిస్తున్న అజ్ఞాత వస్తువుల జాడ తెలుసుకునేందుకు మరింత కఠిన నిబంధనలు అవసరమని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అభిప్రాయపడ్డారు. ఇందుకోసం తాము కృషిచేస్తామని ఆయన చెప్పారు. ఇటీవలి కాలంలో చైనీస్ గూఢచారి బెలూన్లు అమెరికా గగనతలంపై కనిపించిన నేపథ్యంలో ఆయన పై విధంగా చెప్పారు. చైనీస్ బెలూన్‌ను కూల్చిన తర్వాత అమెరికా విధానాలను సమీక్షించడానికి "ఇంటర్‌జెన్సీ టీమ్"కి నాయకత్వం వహించాలని అధ్యక్షుడు జాతీయ భద్రతా సలహాదారు జేక్ సులివన్‌ను ఆదేశించారు. అలాగే గగనతలంలో కనిపించిన మూడు చైనీస్ బెలూన్లు నిరపాయకరమైనవేనని అధికారులు బైడెన్‌కు వివరించారు. ఇప్పటికీ గుర్తించలేని మూడు వస్తువులను కూల్చివేసినందుకు విచారం వ్యక్తం చేయనప్పటికీ, బైడెన్ కొత్త నియమాలు రక్షణ, అపాయకరాల దృష్ట్యా అటువంటి అజ్ఞాత వస్తువులను గుర్తించవలసిన అవసరాన్ని బైడెన్ నొక్కిచెప్పారు. "పొరపాటున కూడా అమెరికన్ ప్రజల భద్రత, రక్షణలను దృష్టిలో పెట్టుకుని అటువంటి వస్తువులను తొలగించడం అత్యంతావశ్యకమని ఆయన చెప్పారు. 20 వేల
అడుగుల నుంచి 40 వేల అడగుల ఎత్తులో ఎగురే వస్తువుల వల్ల పౌర విమానాలకు ప్రమాదం వాటిలే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. చైనా అనుసరిస్తున్న నిఘా కార్యక్రమాన్ని బైడెన్ తీవ్రంగా ఖండించారు. తమ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు, అయితే బీజింగ్‌తో బహిరంగ కమ్యూనికేషన్లను కొనసాగించాలని ఆలోచిస్తున్నామని ఆయన చెప్పారు. అమెరికా గగనతలంపై బెలూన్ కనిపిస్తున్నందువల్ల విదేశాంగ మంత్రి ఆంథోనీ బ్లింకెన్ తన మొదటి ప్రణాళికాబద్ధమైన చైనా పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఆయన పర్యటనకు సంబంధించి తాజా షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు."చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మాట్లాడాలని కోరుకుంటున్నా. ఈ అంశాన్ని సంపూర్ణంగా పరిశీలించాలని భావిస్తున్నా"నని బైడెన్ పేర్కొన్నారు. అయితే బెలూన్‌నుకూల్చినందుకు క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదని ఆయన స్పష్టంచేశారు.

## హిందూ రాజ్య పున:స్థాపన ఉద్యమంలో నేపాల్ మాజీ రాజు



కట్మండు: నేపాల్ మాజీ రాజు జ్ఞానేంద్ర షా దేశాన్ని హిందూ రాజ్యంగా పునఃస్థాపించాలనే ప్రచారంలో చేరారు. రాచరికం రద్దుకు దారితీసిన 2006 ప్రజల ఉద్యమం విజయవంతమైన తర్వాత 2008లో 'లౌకిక రాజ్యంగా' ప్రకటించేంత వరకు నేపాల్ హిందూ దేశంగా ఉంది. నేపాల్‌లో హిందూమతం అతిపెద్ద మతం. ఫిబ్రవరి 13న నేపాల్ మాజీ రాజు జ్ఞానేంద్ర షా హిందూ రాజ్యంగా నేపాల్ పూర్వ స్థితిని పునరుద్ధరించే లక్ష్యంతో బహిరంగ ప్రచారంలో చేరారు. తూర్పు నేపాల్‌లోని ఝాపా జిల్లాలోని కాకర్‌భిట్టా నుంచి 'ధర్మం, దేశం, జాతీయత, సంస్కృతి, పౌరుల మెగా ప్రచారాన్ని షా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై హర్షధ్వానాలు చేశారు. మాజీ ప్రధాని కెపి ఓలీ నేతృత్వంలోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ యూనిఫైడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు దుర్గా ప్రసాయి ఈ ప్రచారాన్ని సమన్వయం చేస్తున్నారు. మావోయిస్టుల యుద్ధం 23వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని పుష్పకమల్ దహాల్ నేతృత్వంలోని నేపాల్ ప్రభుత్వం సెలవు ప్రకటించిన రోజున ఈ ఘటన జరగడం గమనార్హం. సోమవారాన్ని తొలిసారిగా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలన్న నిర్ణయాన్ని పలువురు పాలకవర్గ సభ్యులు వ్యతిరేకించినట్లు సమాచారం. వారు తిరుగుబాటును "ప్రజల యుద్ధం"గా గుర్తించడానికి నిరాకరించారు.

## భారత్‌లో అరుణాచల్ అంతర్భాగమే: సెనెట్‌లో తీర్మానం

వాషింగ్టన్: వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి యథాతథ స్థితిని మార్చేందుకు బీజింగ్ చేస్తున్న సైనిక దురాక్రమణకు వ్యతిరేకంగా అరుణాచల్ ప్రదేశ్‌ను భారత్‌లో అంతర్భాగంగా గుర్తించాలని గురువారం అమెరికా సెనేట్‌లో ద్వైపాక్షిక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి యథాతథ స్థితిని మార్చడానికి చైనా సైనిక బలగాలను ఉపయోగించడం, వివాదాస్పద ప్రాంతాల్లో గ్రామాల నిర్మాణం, భారతదేశంలోని అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో నగరాల కోసం మాండరిన్ భాషా పేర్లతో మ్యాప్‌లను ప్రచురించడం వంటి అదనపు చైనా కవ్వింపు చర్యలను ఈ తీర్మానం ఖండిస్తోంది. అరుణాచల్, భూటాన్‌లో బీజింగ్ ప్రాదేశిక క్లెయిమ్లను ఈ తీర్మానం ఖండిస్తోంది.

## యూట్యూబ్ కొత్త సీఈఓ భారతీయ అమెరికన్




వాషింగ్టన్: గ్లోబల్ ఆన్‌లైన్ వీడియో షేరింగ్, సోషల్ మీడియా ప్లాట్‌ఫారానికితొమ్మిదేళ్ల అధిపతి పదవి నుంచి తప్పుకుంటున్నానని యూట్యూబ్ సీఈఓ సుసాన్ వోజ్కికీ ప్రకటించారు. యూట్యూబ్ కొత్త సీఈఓగా భారతీయ-అమెరికన్ లెఫ్టినెంట్ నీల్ మోహన్ నియమితులయ్యారు. 54 ఏళ్ల వోజ్కికీ తన బ్లాగ్ పోస్ట్‌లో తాను వ్యక్తిగత కారణాలతో యూట్యూబ్ సీఈఓ పదవి నుంచి తప్పుకుంటున్నానని, "నేను మక్కువతో ఉన్న కుటుంబం, ఆరోగ్యం మరియు వ్యక్తిగత ప్రాజెక్టులపై" దృష్టి సారిస్తానని పేర్కొంది. గతంలో గూగుల్‌లో యాడ్ ప్రొడక్ట్‌లకు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్న వోజ్కికీ 2014లో యూట్యూబ్ సీఈఓ అయ్యారు."ఈ రోజు, ఇక్కడ దాదాపు 25 సంవత్సరాల తర్వాత, నేను యూట్యూబ్ అధిపతిగా నా పాత్ర నుండి వైదొలగాలని నిర్ణయించుకున్నాను" అని వోజ్కికీ యూట్యూబ్ ఉద్యోగులకు ఒక ఇమెయిల్‌లో రాశారు.

## ఆర్మీకి వ్యతిరేక ట్వీట్: ఐదేళ్ల జైలు



లాహోర్: ట్విటర్‌లో సైన్యం పరువు తీశాడనే ఆరోపణలపై పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్ కోర్టు మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ మద్దతుదారుడికి ఐదేళ్ల జైలుశిక్ష విధించినట్లు అధికారి ఒకరు గురువారం తెలిపారు. "పాకిస్థాన్ సైన్యం, దాని సీనియర్ అధికారులపై అసహ్యకరమైన ట్వీట్లు" చేసినందుకు సికందర్ జమాన్‌కు (20) ఫైసలాబాద్‌లోని అదనపు సెషన్స్ జడ్జి ముస్సిఫ్ ఖాన్.ఐదేళ్ల జైలు శిక్ష,రూ. 250,000 జరిమానా విధించినట్లు అధికారి పిటిఐకి తెలిపారు. 2022 ఆగస్టులో బలూచిస్థాన్‌లోని లాస్బెలాలో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన సైనికులకు వ్యతిరేకంగా జమాన్ ఖాన్ వరుస ట్వీట్లు చేశాడు.

## కింగ్‌కు వ్యతిరేక ప్రదర్శన



లండన్: బ్రిటన్ కింగ్ చార్లెస్ III గురువారం లండన్‌కు ఉత్తరాన ఉన్న మిల్టన్ కీన్స్ నగరంలో వాకింగ్ చేస్తున్నప్పుడు రాచరిక వ్యతిరేక కార్యకర్తలు నిరసన తెలిపారు. నిరసనకారుల బృందం యూనియన్ జాక్ జెండాలు ఊపుతూ పసుపు రంగు ప్లకార్డులతో కింగ్‌కు నిరసన తెలిపారు. "నాట్ మై కింగ్" అనే నినాదంతో ఆ ప్రాంతాన్ని హోరెత్తించారు. బ్రిటన్‌లో రాచరి సంప్రదాయానికి స్వస్తి చెప్పాలనే డిమాండ్‌తో రిపబ్లిక్ అనే సంస్థ ఈ ప్రదర్శన నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 20 మంది పాల్గొన్నారని మిల్టన్ కీన్స్ సిటిజన్ వార్తాపత్రిక తెలియజేసింది. రిపబ్లిక్ నాయకుడు గ్రాహం స్మిత్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, పట్టాభిషేకం కోసం డబ్బు ఎందుకు వృథా చేస్తున్నారని ప్రశ్నించానని, అందుకు ఆయన జవాబివ్వకుండా మౌనం పాటించారని ట్వీట్ చేశారు. రాజకుటుంబానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం సరైనదేనని ఆయన అభిప్రాయపడ్డారు.

# వ్యవసాయం

చైతన్యరథం
https://www.telugudesam.org/

మురుగునీటి వసతి ఉన్న అన్ని రకాల నేలల్లో పాలకూర సాగు చేయవచ్చు. ఇసుక నేలలు, ఒండ్రు నేలలూ అనుకూలంగా ఉంటాయి. ఆమ్ల నేలలో పెరుగుదల తక్కువగా ఉంటుంది.



## మల్బరీసాగుతో అన్నదాతలకు అధిక లాభాలు

సంప్రదాయానికి భిన్నంగా.. వ్యవసాయంలోనూ నెలనెలా ఆదాయం వచ్చేలా సిద్దిపేట జిల్లా రైతులు 'పట్టుసాగు'లో రాణిస్తున్నారు. పట్టు పురుగుల పంటకాలం నెల రోజులు. ఈ లెక్కన ఏడాదికి తొమ్మిది నుంచి పది పంటలు తీసే అవకాశం ఉంది. వంద గుడ్లను రూ.800తో బెంగళూరులో కొనుగోలు చేస్తున్నారు. ఈ పట్టుగుడ్లను నల్లని బట్ట లేదా పేపర్ చత్రాలలో పొదిగేస్తారు. ఒక్కో గుడ్డు నుంచి 500లకు పైగా పిల్లలు బయటికి వస్తాయి. ఈ పురుగులను పెంచడానికి ప్రత్యేకంగా షెడ్‌లు నిర్మించుకోవాల్సి ఉంటుంది. వీటికి మల్బరీ ఆకులను మేతగా వేస్తారు. పురుగు పెరిగే కొద్దీ మేతను ఎక్కువగా తీసుకుంటుంది. నాలుగో దశ తర్వాత కండెకు పురుగును వేరుచేసి, మార్కెట్‌కు తరలిస్తారు. కిలోకు రూ.700 నుంచి రూ.750 ధర పలుకుతోంది. 250 గుడ్లతో పట్టు పురుగుల పెంపకం చేపడితే.. రూ.లక్షకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉన్నది. పెట్టుబడి ఖర్చులు రూ. 10 వేలు తీసేసినా రూ. 90 వేల వరకు మిగులుతుంది.





ముందు జాగ్రత్త

## పచ్చిరొట్టతో భూసారం పెంచేద్దాం!

సేంద్రియ విధానంతో పోల్చుకుంటే రసాయనాలతో సాగు చేస్తున్న రైతులు ఎక్కువ ఉన్నారు. ఈ క్రమంలోనే ఎక్కువ శాతం రైతులు జరిగే పరిణామాలను ఆలోచించకుండా. జరుగుతున్న కాలుష్యాన్ని గుర్తించకుండా ఈ విధానంలో సాగుచేస్తున్నారు. వారికి తెలియకుండానే రసాయనాలతో తమ భూసారాన్ని తగ్గించుకుంటున్నారు. మరి తగ్గిన భూమి సారం పెరగాలంటే ఎలా? అవును మీరే స్వయంగా భూ సారాన్ని పెంచుకోవచ్చు. ప్రతీ పంట ముందు పశు పేడ చల్లుకుంటే తక్కువ వ్యవధిలోనే సారం పెరగుతుంది. ముఖ్యంగా పచ్చి రొట్ట ఎరువులతో కూడా సులభంగా సారం పెంచుకోవచ్చు. పచ్చి రొట్టతో సారం పెరగడం మాత్రమే కాకుండా.. మీకు ఎంతో కొంత ఆదాయం వస్తుంది. జీలుగ సాగు చేసి భూ సారాన్ని సులభంగా పెంచుకోవచ్చు. అంతే కాకుండా.. జనుము, జీలుగ, పిల్లిపెసర, వెంపలిని భూమిలో దున్నడం ద్వారా భూసారం త్వరగా పెరుగుతుంది.

హెల్ప్‌డెస్క్

రాము, వ్యవసాయ నిపుణులు

## అరటిలో నులి పురుగు, పేనుబంక నివారణ చర్యలు

అరటిని నాటే సమయులో కార్బోఫ్యూరాన్ 3G లేదా ఫోరేట్ 10G ఏ10 గ్రా/ వాడాలి. లేదా 250-400 గ్రాముల వేపపిండిని వేయాలి. పేనుబంక ద్వారా అనేక వైరస్‌లు తోటని నాశనం చేస్తాయి. బంచీ టాప్ వైరస్‌కి వాహకంగా ఉంటుంది. ఇవి రసాన్ని పీల్చి మొక్కల నాశనానికి కారణం అవుతాయి. అధిక తేమ శాతం వీటి తాకిడికి అనుకూలంగా ఉంటుంది. పేనుబంక ఎక్కువగా ఆకుల దిగువ బాగాన ఉంటాయి. 10-15 రోజుల వ్యవధిలో మోనోక్రోటోఫాస్ (0.05%) లేదా మలాథియాన్ (0.1%) పిచికారీ చేయడం వలన పేనుబంకని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. ఇది పునరావృతం కాకుండా నిరోధించడానికి ఫోరేట్ ఏ 1.0 కిలో/హెక్టారు మొక్కలపై కాకుండా నేలలో వేసుకోవాలి.



పంట ధరలు

| | | | |
|---|---|---|---|
| | | బంగాళాదుంప | 30 |
| ఉల్లిపాయలు | 17 | క్యాబేజీ | 20 |
| టమోటా | 20 | అల్లం | 90 |
| పచ్చిమిరపకాయలు | 34 | వంకాయలు | 30 |
| బీట్‌రూట్ | 40 | దోసకాయ | 30 |
| క్యారెట్ | 65 | వెల్లుల్లి | 70 |

## తక్కువ భూమిలో ఎక్కువ లాభం పొందండి

రైతుల్లో కొద్దిపాటి భూమిలో ఎక్కువ లాభం ఎలా పొందాలనే ఆలోచనతో ఉండాలి. తక్కువ భూమి ఉంది కదా అని నిరాశ చెందకూడదు. మీరు సాగు చేసే ప్రతీ పంట ఎంతోకొంత ఆదాయాన్ని తెచ్చి పెడుతుంది. ఈ క్రమంలోనే నర్సరీ మొదలుపెట్టి అతి తక్కువ భూమిలో కూడా ఎక్కువ లాభాలు పొందవచ్చు. ప్రస్తుతం ఎక్కువ భూమి ఉన్న రైతులు మామిడి, జామ, బత్తాయి, డ్రాగన్, సపోటా వంటి తోటలు సాగు చేస్తున్నారు. సాగుదారులు బయటి ప్రదేశాల నుంచి మొక్కలను దిగుమతి చేసుకుంటారు. కాబట్టి మీరే స్థానికంగా నాణ్యమైన మొక్కలను పెంచగలిగితే మీ వద్దనే వారు కొనుగోలు చేస్తారు. దీంతో స్థానికంగా మీరు కూడా మంచి లాభాలు పొందవచ్చు. మీ వద్దకు రైతు రావాలంటే వారు ఏ రకమైన మొక్కలను పెంచాలనుకుంటున్నారో అంచనా వేయాలి. ఆ తరువాత ఇదివరకే నర్సరీలు చేపట్టిన వారి వద్దకు వెళ్లి, వారి అనుభవాలు తెలుసుకున్న తరువాతనే ప్రారంభించండి.



# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



"మర్చిపోలేని ఒక్క హిట్ ఇవ్వన్నా" అని ఓ అభిమాని అడగ్గా.. దానికి స్పందించిన విజయ్ "హిట్ ఒక్కటే పెండింగ్ రా.. త్వరలో కొట్టేద్దాం" అని అన్నాడు. ఇక ఈ వీడియోను విజయ్ ఫ్యాన్స్ షేర్ చేస్తూ 'ఖుషి' సినిమాతో కచ్చితంగా సూపర్ హిట్ వస్తుందని కామెంట్స్ పెడుతున్నారు.




29

మహేష్ 29వ సినిమా ఆయన పుట్టిన రోజైన ఆగస్టు 9న లాంఛనంగా ప్రారంభం కానున్నట్లు సినీవర్గాల సమాచారం.

## మహేష్‌కు జోడీగా బాలీవుడ్ తార దీపికా

రాజమౌళి డైరెక్షన్‌లో మహేష్‌బాబు హీరోగా నటిస్తున్న తాజా సమాచారం ప్రకారం మహేష్29 ఆయన పుట్టినరోజైన ఆగస్టు 9న లాంఛనంగా ప్రారంభంకానున్నట్లు తెలుస్తున్నది. ఆ రోజున చిత్రాన్ని మొదలుపెట్టి పూర్వ నిర్మాణ పనులు పూర్తయ్యాక రెగ్యులర్ చిత్రీకరణకు వెళ్లనున్నారు. న్నే ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న వీరి సినిమా మరికొద్ది నెలల్లో సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ చిత్రాన్ని శ్రీ దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ నిర్మించనున్నారు.

విజయేంద్రప్రసాద్ కథను అందిస్తున్న ఈ సినిమా ఆఫ్రికా అడవుల నేపథ్యంగా సాగే అడ్వెంచర్ థ్రిల్లర్‌గా తెరకెక్కనుంది. బాలీవుడ్ తార దీపికా పడుకోన్ నాయికగా నటించనుందని సమాచారం. ఈ సినిమాను ఫ్రాంఛైజీలుగా తెరకెక్కించే ఆలోచన కూడా ఉన్నట్లు గతంలో ఓ ఇంటర్వ్యూలో కథా రచయిత విజయేంద్రప్రసాద్ తెలిపారు.



## రోజుకు రూ.4 కోట్ల పారితోషకం తీసుకుంటున్న రజినీ

విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా క్రికెట్ నేపథ్యంలో లాల్ సలామ్ సినిమాను తెరకెక్కిస్తుంది ఐశ్వర్య. దర్శకురాలిగా ఇప్పటికి తన తొలి విజయం కోసం వేచి చూస్తూనే ఉంది ఐశ్వర్య. ఇలాంటి సమయంలో లాల్ సలామ్ సినిమా ఈమె కెరీర్ కు కీలకంగా మారింది. లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రజనీకాంత్ అతిథి పాత్రలో నటిస్తున్నాడు. దీనికోసం కేవలం వారం రోజులు డేట్స్ ఇచ్చాడు రజిని. కానీ రెమ్యూనరేషన్ విషయంలో మాత్రం అసలు తగ్గేదేలే అంటున్నాడు. ఒక రోజుకు 4 కోట్ల చొప్పున 28 కోట్లు పారితోషికం అందుకుంటున్నట్లు తెలుస్తోంది. కూతురు సినిమా అయినా రెమ్యూనరేషన్‌లో ఎలాంటి డిస్కౌంట్ ఇవ్వలేదు రజనీకాంత్.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 3వ టెస్ట్ మ్యాచ్ మార్చి ఒకటో తేదీ నుంచి జరగనుంది.



## వార్నర్, లబుషేన్, స్మిత్ ఔట్.. ఆసీస్ 94-3

ఇండియాతో జరుగుతున్నరెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా మొదటి రోజు భోజన విరామ సమయానికి 94 రన్స్ చేసి మూడు వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్‌తో పాటు వన్‌డౌన్ బ్యాటర్ లబుషేన్, ఆ తర్వాత వచ్చిన స్మిత్ కూడా స్వల్ప స్కోర్లకే ఔటయ్యారు. లబుషేన్ 18 రన్స్ చేయగా.. వార్నర్ 15 రన్స్ చేసి ఔటయ్యాడు. స్టీవ్ స్మిత్ డకౌట్ అయ్యాడు. అశ్విన్ ఒకే ఓవర్‌లో ఇద్దర్ని ఔట్ చేశాడు. లబుషేన్, స్మిత్ వికెట్లను అశ్విన్ తన ఖాతాలో వేసుకున్నాడు.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా ఉమెన్ x ఇంగ్లండ్ ఉమెన్ టెస్ట్ మ్యాచ్ (సా.6.30 నుంచి)

# బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ పదవికి చేతన్ శర్మ రాజీనామా



టీమిండియా ఆటగాళ్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ పదవికి చేతన్ శర్మ రాజీనామా చేశారు. ఆయన రాజీనామాకు బీసీసీఐ కూడా వెంటనే ఆమోదం తెలిపింది. ప్రముఖ ఛానల్ నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో చేతన్ శర్మ వివావాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బీసీసీఐ మాజీ అధ్యక్షుడు గంగూలీ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల గురించి ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. కోహ్లీ %--% రోహిత్ మధ్య ఎలాంటి విభేధాలు లేవని.. వారిలో ఇగో ఉందని పేర్కొన్నాడు. టీ20 కెప్టెన్సీకి రాజీనామా చేసి బీసీసీఐపై పైచేయి సాధించాలని కోహ్లీ భావించాడని పేర్కొన్నారు. దీనివల్లే గంగూలీ, కోహ్లీ మధ్య గ్యాప్ పెరిగిందని అన్నారు. టీమిండియా ఆటగాళ్లు తమ ఫిట్‌నెస్ ప్రూవ్ చేసుకునేందుకు ఇంజెక్షన్లు వాడుతారని.. డోపింగ్ టెస్ట్‌లో అవి దొరకవని సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఇలా ఇష్టమొచ్చినట్టు వ్యాఖ్యలు చేయడంపై బీసీసీఐ పెద్దలు చేతన్ శర్మపై గుర్రుగా ఉన్నారు. ఈ క్రమంలోనే ఆయనపై వేటు వేసే అవకాశం ఉందని భావించారు. ఇలాంటి తరుణంలో చేతన్ శర్మ రాజీనామా చేయడం గమనార్హం.

చైతన్యరథం









## ఆంక్షల పేరుతో ఆటంకాలు: చింతకాయల విజయ్

చంద్రబాబు అనపర్తిలో ఆంక్షల పేరుతో అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుడికి ప్రజలని కలిసే హక్కు లేదా? రోడ్ల మీద కాకుండా సభలు తాడేపల్లి ప్యాలెస్ లో పెట్టాలా? చంద్రబాబు సభలకి అనుమతి లేదు.. లోకేష్ పాదయాత్రలో మైక్‌కి అనుమతి లేదు. తాలిబన్లు పాలిస్తున్న ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా ఇలాంటి ఆంక్షలు ఉండవన్నారు. ప్రజలకి సేవ చేయడానికి ఉన్నత చదువులు చదువుకున్న పోలీసులని జగన్ బానిసలు మాదిరిగా వాడుకుంటున్నాడని, జీతాలు కూడా ఇవ్వని ముఖ్యమంత్రికి తలాడించాల్సిన అవసరం ప్రభుత్వ ఉద్యోగులకి లేదు. మా పోరాటం తాడేపల్లిలో తలదాచుకున్న వైసీపీ నాయకులతో పోలీసులతో కాదు, ఇది 5 కోట్ల మంది ఆంధ్రులకి జగన్‌కి మధ్య జరుగుతున్న యుద్ధమని, అందరూ కలసి సహాయ నిరాకరణ చేసి మన రాష్ట్ర భవిష్యత్తుని, మన ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామన్నారు.

# ఇక సహాయనిరాకరణే



(మొదటిపేజి తరువాయి)

ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు పోలీసులను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. " నాకు సభకు అనుమతి ఇచ్చారు. ఇవిగో మీరు ఇచ్చిన అనుమతి పత్రాలు" అంటూ వాహనం పైనుంచే చూపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు కూడా సైకో మాటలు విని సంఘ విద్రోహులుగా తయారవుతున్నారు. మీరు చేసే పనులు చూసి ఖాకీ బట్టలు సిగ్గుపడుతున్నాయి. మరలా మీరు ఇదే బట్టలు వేసుకొని నా దగ్గర పనిచేయాలి. గుర్తుంచుకోండి" అంటూ పోలీసులను హెచ్చరించారు. ఇక్కడి ఎమ్మెల్యే సూర్యనారాయణ మితిమీరి వ్యవహరిస్తున్నారు. ఖబడ్దార్ జాగ్రత్త అని హెచ్చరించారు. ' నేను ఇక్కడి జనాన్ని పురిగొలిపితే ఒక్క నిమిషం పట్టదు. కానీ నేను చట్టాన్ని గౌరవించే వ్యక్తిని ' అని పేర్కొన్నారు. ఇప్పుడు సిఎం సైకో అని అర్థం అయిందా లేదా అని ప్రజలను అడగటంతో వారంతా చప్పట్లతో స్పందన తెలిపారు. చంద్రబాబు ఆవేశంగా మాట్లాడే సమయంలో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వెంటనే జనరేటర్ సైతం ఆగడంతో గందరగోళం నెలకొంది. అందరూ సెల్ ఫోన్ లు ఆన్ చేయాల్సిందిగా చంద్రబాబు సూచించారు. దీంతో ఒక్కసారిగా వెలాడిగా సెల్ ఫోన్ లైట్ లు మిణుకు మిణుకు మని మెరిసాయి. కొద్దిసేపటికే విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరగటంతో , దేవుడు మనల్ని కరుణించాడు. అందరూ ఒక్కసారి చప్పట్లతో దేవుడికి కృతజ్ఞతలు చెప్పండి అని కోరారు.

**నాది ధర్మపోరాటం**

రాష్ట్ర భవిష్యత్ కోసం, మీ పిల్లల భవిష్యత్ కోసం నేను ధర్మపోరాటం చేస్తున్నాను. మీరంతా నాతో కలసి నడవండి. నన్ను నడిపించండి. అని చంద్రబాబు పిలుపునిచ్చారు. నన్ను భయపెడితే పారిపోతాను అనుకున్నాడు. నేను లేకపోతే ఈ సైకో చేసే అరాచకాలు అడిగేవారు వుండకూడదు అనుకుంటున్నారు అని చంద్రబాబు చెప్పారు. ఈ సిఎం ఒక ఆర్థిక ఉగ్రవాది. మాఫియా డాన్, దోపిడీ దొంగ, కోడికత్తి డ్రామా ఆడిన వ్యక్తి అని తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. వైసీపీ పాలనలో వ్యవస్థలు అన్నీ నాశనం అయ్యాయని చెప్పారు. చివరకు పోలీసు వ్యవస్థ కూడా నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**రెడ్లు కూడా నష్టపోయారు**

ఈ ప్రాంతంలో రెడ్డి సామాజిక వర్గం వారే అధికంగా



వున్నారు. నల్లమిల్లి మూలారెడ్డి వంటి నాయకులు ఆది నుంచి టిడిపికి అండగా వున్నారు. ఇప్పుడు వైసీపీ పాలనలో ఆ సామాజిక వర్గానికి చెందిన వారు కూడా ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. వ్యాపారులు, రైతులు సంతోషంగా వున్నారా? అని ప్రశ్నించారు. వైసీపీ అరాచకాలు, దోపిడీ లను రామకృష్ణారెడ్డి ధైర్యంగా ఎదురొడ్డి పోరాడుతున్నారని అభినందించారు.

**టిడిపిలో చేరికలు**

అనపర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి లో చేరారు. భాస్కర రెడ్డి, గోపీ కృష్ణా రెడ్డి, అర్జున్, పృథ్వీ, బొడ్డు శ్రీధర్ లకు టిడిపి కండువాలు కప్పి చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు.



మధిర రూరల్ మండలం చిలుకూరు గ్రామంలో నందమూరి తారకరామారావు విగ్రహాన్ని నందిగామ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య శుక్రవారం ఆవిష్కరించారు. టీడీపి నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కూరపాటి వెంకటేశ్వర్లు కనగాల సాంబశివరావు గుత్తా సీతయ్య చేకూరి శేఖర్ బాబు మల్లాది హనుమంతరావు మార్నీడు పుల్లారావు దోమందల సామేలు రావుట్ల సత్యనారాయణ వడ్డే విజయ్ బెంజిమెన్ మేడేపల్లి రాణి నాగండ్ల మురళి మైనేని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శివ పూజల్లో శివరాత్రి ప్రశస్తమైంది

### తెలంగాణ ప్రజలకు కాసాని శుభాకాంక్షలు

మహాశివరాత్రి సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలను తెలియజేశారు. కష్టాలు, దుఃఖాలు, అశాంతుల నుంచి ప్రజలను విముక్తి కలిగించి సుఖసంతోషాలను, శాంతులను ప్రసాదించాలని ఆ పరమ శివుడిని ప్రార్థించారు. దేవాది దేవుడు పరమశివుని ప్రసన్నం కొరకై చేసే పూజల్లో శివరాత్రి ఎంతో ప్రాధాన్యమైనదన్నారు. శివరాత్రి నెలకు ఒకటి చొప్పున్న పన్నెండు నెలలకు పన్నెండు శివరాత్రులు వస్తాయుని, వీటిల్లో మహాశివరాత్రి సంవత్సరకాలానికి ఒకటి మాత్రమే వస్తుందన్నారు. అందుకే మహాశివరాత్రి హిందువుల పండగలలో అత్యంత ప్రముఖమైనదని పేర్కొన్నారు. తమ మొక్కులు ఫలించాలని భక్తులు ఉపవాస దీక్షలు ఆచరించి శివునికి ప్రీతికరమైన బిల్వ పత్రాలను, ఆవు పాలు, తేనే, పంచామృతాలతో అభిషేకించి రోజంతా ఉపవాసం చేసి శివ నామస్మరణతో రాత్రంతా మెలకువగా ఉండి మహా శివరాత్రి జాగారం చేసి శివ కృపకు పాత్రులవుతారని పేర్కొన్నారు. పవిత్రమైన మహా శివరాత్రి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని భక్తులకు కాసాని జ్ఞానేశ్వర్ సూచించారు.